ప్రజాశక్తి ఆదివారం అనుబంధం
ఆగస్టు 17, 2008
కథా నిలయం
ENTERED
శ్రీకాకుళం
Fort Lauderdale
Fort Lauderdale High
సీసాల్లో నీళ్లు !
గొంతు తడవని ఊళ్లు !!

హ్యాపీబర్త్‌డే

(2008 ఆగస్టు 17నుంచి
-2008 ఆగస్టు 23 వరకు)



అన్వేష్
1సం॥, ఆగస్టు-2007
జ్యోతి-ముత్యంరావు
కరీంనగర్

కె. జాకీర్
4సం॥, ఆగస్టు-21
ఖాజబీ-రుక్మొద్దీన్
పాణ్యం-కర్నూలు

కె. స్పందన
8సం॥, ఆగస్టు-2000
అనురాధ-వెంకటేష్
సుందరయ్యకాలనీ-నెల్లూరు

పి. ప్రత్యూష
10సం॥, ఆగస్టు-1999
విజయ-ఆశయ్య
జమిస్తాన్‌పూర్-ముషీరాబాద్

ఎస్. నిఖిల్
5సం॥, ఆగస్టు-2003
పార్వతి-అర్జున్
బిసి కాలనీ-విశాఖ



కె. సంపత్‌కుమార్
5సం॥, ఆగస్టు-19
సుజాత-రత్నం
రామరాజుపల్లె-కడప

వై. చేతన
2సం॥, ఆగస్టు-2006
చంద్రకళ-చంద్రశేఖర్
కొట్టాలపల్లి-అనంతపురం

ఎస్. కె. సదాఫ్
ఆగస్టు
మొబిన్-రఫీ
తిరుపతి-చిత్తూరు

ఆర్. అభిలాష్
1సం॥, ఆగస్టు-2007
అరుణజ్యోతి-వెంకటేష్
హైదరాబాద్

సిహెచ్.రామ్‌చరణ్
8సం॥, ఆగస్టు-2000
మునిరాణి-సురేష్
నెల్లూరు

టి. లక్ష్మితేజస్వి
8సం॥, ఆగస్టు-20
రజని-శ్రీనివాసరావు
బోనకల్లు-ఖమ్మం

బి. వైభవ్-మేఘన
ఆగస్టు-23
మణిశ్రీ-బాలకిషన్
సింగాపూర్-రంగారెడ్డి

కథా నిలయం
ENTERED
శ్రీకాకుళం



విలువలతో కూడిన జీవితాన్ని ఆహ్వానిద్దాం

మన అతిథి

పేరు	:	విజయ్ మనోహర్ పంధారి పాండే
జన్మస్థలం	:	ఛపారా (గ్రామం), మధ్యప్రదేశ్
పుట్టిన తేదీ	:	20 మార్చి 1949
తల్లిదండ్రులు	:	కుసుం, మనోహర్
విద్యార్హత	:	బిఇ (నాగపూర్ యూనివర్శిటీ, 1970), ఎంటెక్ (1972), పి.హెచ్.డి (1979), ఐ.ఐ.టి ఖరగ్‌పూర్ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్)
బాధ్యతలు	:	సెంటర్ ఫర్ ఎక్సెలెన్స్ ఇన్ మైక్రోవేవ్ ఇంజనీరింగ్ డైరెక్టర్ (ప్రస్తుతం). ఓయులో మైక్రోవేవ్ ఇంజనీరింగ్ హెడ్ (1985-87, 1989-90), బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ (1987-90, 1996-99), డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజినీరింగ్ (1999-2001),1983 నుండి ఓయులో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు, టిఐఎఫ్ఆర్ - ముంబై, సైంటిఫిక్ ఆఫీసర్ (1972-74), ఐఐటి ఖరగ్‌పూర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ (1974-1983), డిఆర్‌డిఓ, డిఎల్ఆర్ఎల్, డిఆర్‌డిఎల్ సంస్థలో పలు పదవులు, ఏఐసిటిఈ, సిఎస్ఐఆర్, ఎల్ఆర్‌డిఈ, డిఎస్‌టి సంస్థల్లో పరిశోధనలు చేశారు.
అవార్డులు	:	బెస్ట్ టీచర్ అవార్డు - రాష్ట్ర ప్రభుత్వం (2001), విశ్వేశ్వరయ్య అవార్డు - ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (2002), ఐఈటీఈ అవార్డు -(2002,2008), బెస్ట్ టీచర్ అవార్డ్ - ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ -ఓయూ (2002).
రచనలు	:	మరాఠీలో 14 పుస్తకాలు, 120 పరిశోధనా పత్రాలు
ప్రభావం చూపిన వ్యక్తులు	:	ఐఐటి ఖరగ్‌పూర్ లోని బోధించిన ఉపాధ్యాయులు
లక్ష్యం	:	యువతను చైతన్యపరచడం, స్ఫూర్తినివ్వడం

మనం సాధించిన చిన్నచిన్న విజయాలకు గర్వపడాలి. వాటినుండి స్ఫూర్తి పొంది మరిన్ని విజయాల్ని మన సొంతం చేసుకోవాలి. ఉపాధ్యాయ వృత్తి ఉదాత్తమైనది. సాంకేతిక విద్యలో ప్రమాణాలు పడిపోతున్నాయి. ఖచ్చితమైన ప్రణాళికతోనే అభివృద్ధి సాధ్యమౌతుంది. సాంకేతిక విద్యలో రాజకీయాల ప్రభావం పెరుగుతుంది. పాలిటిక్స్ నుండి సాంకేతిక విద్య బైటపడాలి. ఇంజినీరింగ్ కళాశాలలు సంఖ్యలో పెరుగుతున్నాయి కానీ ప్రమాణాల్లో పెరగాల్సిన అవసరం ఉంది. జీవితంలో డబ్బు ముఖ్యంకాదు. దీనికి అతీతంగా విలువలతో కూడిన జీవితాన్ని ఆహ్వానించాలి. యువ ఇంజనీర్లు బోధనా రంగం వైపు రావాలి. విద్యార్థులకు ప్రాథమిక స్థాయినుండే ప్రామాణికమైన విద్యను అందివ్వాలి. వృత్తి విద్యా, ఉపాధి కోర్సుల్లో విద్యార్థులకు శిక్షణ నివ్వాలి. సంపూర్ణమైన తమ శక్తిని ప్రణాళికా బద్ధంగా వినియోగిస్తూ నిరంతరకృషి చేయటం ద్వారా విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధిస్తారు.మన భారతీయ శాస్త్రవేత్తలు, సాహితీవేత్తలు చాలా గొప్పవారు. విశ్వ విఖ్యాతమైన ఎన్నోవిజయాలు సాధించారు, సాధిస్తున్నారు. వ్యక్తిగత లక్ష్యాలు కాకుండా జాతీయ లక్ష్యాల కోసం, సమాజం కోసం అంకితమయ్యే యువత ఎదగాలి. స్వాతంత్ర్యోద్యమ నాయకుల స్ఫూర్తిని యువత అలవర్చుకోవాలి.

V.M. Pandharipande

ఈ సంచికలో....

టపా	...	2
మనసా... తెలుసా	...	7
సీరియల్	...	8
సినిమా	...	10
ఆరోగ్యం	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14

ఇంకా...



మంచిపుస్తకం ...6

సమకాలీన రాజకీయ, సామాజిక సమస్యల అవగాహనకు మార్గదర్శి

చూద్దామా ... 4

చిత్రకూట్

రుచి	...	17
లాహిరి... లాహిరి	...	20
విజ్ఞాన వీచిక	...	22
సలహాలు	...	23
కొత్త పుస్తకాలు	...	24

కథ 18

కూరగాయలకొట్టు





లాహిరి బావుంది

అలనాటి వైభవాల ఆనవాలు మైసూర్ గూర్చి ఇచ్చిన వివరాలు చాలా బాగున్నాయి. సీరియల్ అమెరికన్ దేగ చాలా చైతన్యవంతంగా వుంది. ఉత్తమ నిర్మాత డి. సురేష్‌బాబు గారి గూర్చి చాలా చక్కగా చెప్పారు. బాల నేస్తాలు బాగుంది. మీసాలూడిన భీములవారి గురించి తెలిపిన లాహిరి బావుంది.

కన్నెమడుగు అశోక్‌కుమార్,
తంబళ్లపల్లి.

కంటతడి పెట్టించిన 'మిలట్రీ పెట్టె'

ప్రముఖ సాహితీ వేత్తలు చాసో, రంధి సోమరాజు, దాశరథి, కాళోజీ, త్రిపురనేని మొదలగు సాహితీవేత్తల పరిచయాలు, జ్ఞాపకాలతో వెలువడిన 'స్మృతి సుగంధాలు' పుస్తక పరిచయం బాగుంది. నేటి సమాజానికి సాహితీవేత్తల రచనలు చదవవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది. సాహిత్యం, ఉద్యమాలకు ప్రేరణ కల్గిస్తుంది. 'మిలట్రీ పెట్టె' కథ కంట తడి పెట్టించింది. రెండు గ్రూపుల తన్నులాటలో పేదలు బలికావడం, నేరం చేయకపోయినా జైలు కెళ్లడం... అలాగే చివరి ముగింపు బాగుంది.

టి. శ్రీరామమూర్తి, గాజువాక,
విశాఖపట్నం.

మంచి కథ చదివిన ఫీలింగ్ కలిగింది

చాలా రోజుల తర్వాత మంచి కథ చదివిన ఫీలింగ్ కలిగింది. కథ మొదటి అక్షరం దగ్గరనుంచి చివరి అక్షరం వరకు ఆపకుండా చదివేశాను. మనవడి కోసం తాత పడ్డ తపన అంతా ఆ వాక్యాల్లో చూడగలిగాను. మనవడు తనలా కాటికాపరి కాకుండా, జైలుకెళ్లకుండా మిలట్రీకెళ్లాడని తెలిసి ఆ తాత పడ్డ ఆనందాన్ని అక్షరాల్లోనే తెలుసుకోగలిగాను. ఇలాంటి మంచి కథలు ముందు ముందు మరిన్ని ఇవ్వాలని కోరుకుంటూ సెలవ్!

కె.పద్మ, ఒమ్మెవరం, ప్రకాశం.

సినీ పెద్దలు మరువకూడదు

ఆగస్టు తొలి ఆదివారం 'స్నేహ' సంచికలో డా॥ విజయ్ అందించిన అట్టమీది కథ 'విశ్వ క్రీడా వైభవం ఒలింపిక్స్' చదివాం. ఒలింపిక్స్ పూర్వాపరాలపై పూర్తి అవగాహన కలిగించారు. యర్నాగుల సుధాకరరావు గారి 'మిలట్రీ పెట్టె కథ' బావుంది. అధిక ఆక్సిజన్ వల్ల చేటు కూడా చేస్తుందని విజ్ఞాన వీచిక ద్వారా తెలుసుకున్నాం. మీటరు వెడల్పు మాత్రమే ఉన్న బ్రెజిల్ దేశంలోని 'మెలినిటా' అనే మహిళ ఇంటి ముచ్చట్లు అత్యంత ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇల్లు చిమ్ముకోవటానికి, శుభ్రం చేసుకోవడానికి సులభంగా వుంటుంది. 'చూద్దామా' శీర్షికలో మైసూర్ దర్శనీయ ప్రాంతాల విశేషాలు, ఆ ప్రాంత విశిష్టతను చాటి చెప్పాయి. 'సినిమా కబుర్లు'లో డి. సురేష్ బాబు, అభ్యంతరకర సన్నివేశాల ఫిర్యాదులపై అభిప్రాయంగా... సమర్థించుకునే ధోరణితోనే, అభివ్యక్తీకరించటం అంత సబబు కాదనిపించింది. మీడియా బాధ్యతాయుతంగా ఇలాంటివి చెబుతుంటే ఇన్నాళ్లకు 'సెన్సార్' బోర్డు వారిలో కదలిక వచ్చిందన్నది సినీ పెద్దలు మరవకూడదు! విలువలతో కూడిన నవసమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా ఉద్యమాలు రూపుదిద్దుకోవాలంటున్న మన అతిథి కె.ఆర్. చౌదరి గారి మాటలు అక్షరసత్యాలు.

నేమాన సుభాష్
చంద్రబోస్, ఇలిసిపురం జంక్షన్,
శ్రీకాకుళం టౌన్.

స్పష్టంగా చెప్పారు

ఆగస్టు 3, 2008న స్నేహలో 'ఉద్యమాలే శరణ్యం' అన్న అతిథి మాట అక్షర సత్యం. వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిపోవటానికి కారణం సామ్రాజ్యవాద శక్తులన్న విషయం రామన్న చౌదరి గారి సందేశంలో



స్పష్టంగా వెల్లడైంది. ఓ మంచి పుస్తకంలో 'నాయిన' కవితా సంకలనం గురించి ఇచ్చారు. అమ్మను గురించి అందరూ చెప్పారు. కాని నాన్న గురించి చెప్పే వారు కొందరున్నారని మాకు తెలిసింది. కుటుంబంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న నాన్న గురించి పుస్తక సమీక్షలో ప్రచురించిన తీరు బాగుంది. "కోడి మా నాయన్ను నిద్ర లేపిందో, మానాన్న కోడిని నిద్రలేపాడో తెలియదు గానీ సూర్యుణ్ణి లేపింది మాత్రం మా నాయిన" అంటూ సమీక్ష కొన సాగించిన తీరు బాగుంది. అట్టమీది కథలో "విశ్వ క్రీడా వైభవం ఒలింపిక్స్" అంటూ దానికున్న ప్రాముఖ్యతను చాలా చక్కగా తెలియజేశారు. ఒలింపిక్స్ జ్యోతి గురించి, పతాక నిర్మాణం గురించి ప్రత్యేకంగా తెలియజేశారు. ప్రచురించిన ఫొటోలు బాగున్నాయి.

కర్రా వరప్రసాద్,
యలమర్రు, కండ్రిక,
కృష్ణాజిల్లా.

ఆహ్వానం

మీరు జోక్స్ బాగా వేస్తారా! వాటిని విన్న మీ స్నేహితులు, సహోద్యోగులు, ఇరుగు పొరుగు పడీపడీ నవ్వుతారా! మరైతే ఇంకా ఆలోచిస్తున్నారేంటండీ బాబూ. మా పాఠకులను కూడా మీ జోక్స్‌తో కడుపుబ్బా నవ్వించండి. గిలిగింతలు పెట్టండి. మీరు రుచి కరమైన వంటలు, అల్పాహారాలు, పానీయాలు... చేస్తుంటారా. వెజ్, నాన్ వెజ్ కూరలు వెరైటీగా చేస్తుంటారా. వెంటనే ఓ కాగితం, పెన్నూ తీసుకోండి. మీరు మాకు పంపదలచుకున్న వంటకానికి కావాల్సిన పదార్థాలు, కొలతలు, వండే విధానం వివరంగా రాసి మాకు పంపండి. ప్రచురిస్తాం.

మా చిరునామా: ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి,
స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్-20.

వీరి వీరి గుమ్మడి పండు
వీరి పేరేమి?

ఈ ఫొటో ఓ బాలీవుడ్ నటిది. ఎవరో తెలియాలంటే.. 21వ పేజీ చూడండి.

రూ.510/-ల ఇంగ్లీష్ కోర్సు రూ.300/-కే

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో

మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1 రూ.130/- + డివిజన్-2 రూ.170/- + డివిజన్-3 రూ.210/- = ఇవన్నీ రూ.300/-కే

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

రూ.300/-కే

ఇవన్నీ!

పూర్తి డబ్బు వాపస్

మీ డబ్బుకి 100% గ్యారంటీ. ఈ కోర్సు మీకు 100% సంతృప్తిని ఇస్తుంది. మనస్ఫూర్తిగా మీకీ కోర్సు నచ్చలేదని అనిపిస్తే. ఈ కోర్సు పుస్తకాలని బరబరా చింపేసి, ఆ ముక్కల్ని 15 రోజుల్లోపల మాకు తిప్పి పంపండి. మీ డబ్బుని (కేవలం పోస్టు ఖర్చులు మాత్రం మినహాయించి) మీకు ఎమ్.ఓ.చేస్తాం. ఇది మీ డబ్బుకి మేమిచ్చే గ్యారంటీ! మీరీ కోర్సులో చేరినందువల్ల లాభమేతప్ప ఎటువంటి నష్టమూలేదు. గిఫ్ట్ పుస్తకాల సైజు 9 cm X 11 cm లోనూ, కోర్స్ మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ ఉంటాయి. ఈ కోర్స్ తరువాత కూడా కొన్ని కోర్స్‌లు కలవు. వాటిని మీకు నియమిత నామ మాత్రపు ఫీజుతో పంపడం జరుగుతుంది.

4 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ
(4 ఇన్ 1 పాకెట్ సైజులో)

1. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)	3. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
2. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)	4. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది. - కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు.

- వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు, ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను.

- జె.శ్రీనివాసులు, తిరుపతి.

ఈ కూపన్ పూర్తి చేసి పంపండి

STUDENTS' ENGLISH INSTITUTE

4638

Post Bag No.8569, New No. 203(F), Habibullah Road, (Near: KodambakkamRly. Stn;) T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు + గిఫ్ట్ పుస్తకాలు కేవలం రూ.300/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

Name: ....

Address: ....

....

....

....

..............................Pincode

చూద్దామా...



చిత్రకూట్

చిత్రకూట్ (ఉత్తరప్రదేశ్) అనేది ఐదు జనపదాల కూటమి (కార్వి, సీతాపూర్, కామ్తా, కోహ్లి, నయాగావ్). వీటిలో మొదటిది కార్వి కాగా, సీతాపూర్‌నే చిత్రకూట్ ధామ్ అంటారు. కార్వి మందాకినీ తీరాన, చిత్రకూట్ పర్వతపాదాన వెలసిన జనపదం. ఈ ఊరిలో పెద్ద, చిన్న ధర్మశాలలు చాలానే ఉన్నాయి. శ్రీరాముని పాదాలు తాకిన పుణ్యభూమి ఇది. యక్షుని నివాస స్థలాన్ని కూడా చిత్రకూట్ అని అంటారు. ఈ వారం మనం ఆ విశేషాల గురించి చెప్పుకుందాం.



చిత్రకూట్ జలపాతాలు

దాదాపు ఊరంతా సీతారాముల, హనుమంతుని మందిరాలే. ఇక్కడ కోతుల గుంపులు చాలా ఎక్కువ. వీటికి తిండి పెట్టకపోతే అవి మనల్ని పెట్టే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కాదు. ఇక్కడ మందాకినీ నదీ తీరాన స్నాన ఘట్టాలు చాలానే ఉన్నాయి. ఇక్కడ రామ్‌ఘాట్‌లోని సీతారాముల మందిరం చాలా పెద్దది. ఈ మందిరానికి ఎదురుగా నదికి అవతలి ఒడ్డున హనుమాన్ ధార ఉంది. ఇక్కడ చూడాల్సిన ప్రదేశాలన్నీ బస్సు మీద తిరగాల్సిందే. చిత్రకూట్ పర్వత శ్రేణిపైన ఉన్న అడవులు చూడ చక్కగా, ముగ్ధ మనోహరంగా ఉంటాయి.

అనసూయాజీ : అనసూయాజీ అనేది అత్రి, అనసూయల ఆశ్రమం. ఇది మందాకినీ నది ఒడ్డున కొండపై ఉంది. ఆశ్రమం పక్కన నిటారుగా ఉన్న కొండ చరియలపై ప్రాచీన శిల్పాలు ఉన్నాయి. ఇక్కడ ఒకవైపు [illegible] అత్రి మహర్షి విగ్రహం, దాని ఎదురుగా అనసూయా దేవి విగ్రహం ఉంటాయి. మరో పక్క ఊయలలో ముగ్గురు బాలకులు, ఈ ముగ్గురు మూర్తుల స్వరూపమైన దత్తాత్రేయుని గురు రూపం. వీటన్నింటిని ఒక్కసారిగా చూసిన వాళ్లకు అనసూయా దేవి పాతివ్రత్య మహిమ కథ ప్రతిఒక్కరికీ గుర్తుకు రాక మానదు.

గుప్త గోదావరి : అనసూయాజీ కి 10 కిలోమీటర్ల దూరంలో గుప్త గోదావరి ఉంది. ఇది పర్వత పొరలగుండా ప్రవహించే జలధార. ఇక్కడ నీరు కనిపించదు కానీ, పెద్ద పెద్ద బండరాళ్లు ఒకదానిపై ఒకటి పేర్చినట్టు చాలా ఎత్తున ఉన్నాయి. ఈ రాళ్ల మధ్యలో మనిషి మాత్రమే పట్టేంత [illegible]రం వుంటుంది. [illegible] నుండి



హనుమాన్‌ధార వెళ్తున్న యాత్రికులు



లోపలకు వెళ్తే దాదాపు 15 నుండి 20 అడుగుల ఎత్తున్న అర్ధచంద్రాకారంలో పెద్ద గుహ కనిపిస్తుంది. చుట్టూ ఉన్న కొండగోడలకు చిత్రమైన శిల్పాలు ఉన్నాయి. గుప్త గోదావరి నీరు ఈ గుహల గుండా ప్రవహించడం వల్లనే, నీటి తాకిడికి శిల్పాకృతులు ఏర్పడ్డాయని చెపుతారు. ఈ శిల్పకళా మందిరంలో సీతాకుండ్ అనే పేరుతో ఒక నీటి చెలమ ఉంది. అరణ్యవాస కాలంలో సీతాదేవి ఇక్కడే స్నానం చేసిందని ఇక్కడివారి నమ్మకం. ఇక్కడికి దగ్గరలోనే మరో గుహలో చతుర్ముఖ శివుడు, హనుమంతుని విగ్రహాలు ఉన్నాయి. ఇక్కడ ఎప్పుడూ మోకాలిలోతు నీరు ప్రవహిస్తుంది.

స్ఫటికశిల : ఇది 15 అడుగుల ఎత్తులో దట్టమైన అరణ్యంలో మందాకినీ నదీ తీరాన ఉంది. ఇది త్రేతాయుగంలో స్ఫటిక శిలగా ఉండి, కలియుగంలో మామూలు బండగా మారిపోయిందని చెపుతారు. వనవాసంలో సీతారాములు దీనిపైనే నిద్రించేవారని చెపుతారు. రామ కథలో ఒక సన్నివేశం ఇక్కడ జరిగిందని చెపుతారు. అదేంటంటే.... కాకాసురుడనేవాడు కాకి రూపంలో వచ్చి సీత స్తన్యభాగంలో గాయం చేయగా రక్తం స్రవించటం చూసిన రాముడు ఒక దర్భను తీసుకుని దానినే బాణంగా ప్రయోగిస్తాడు. కాకాసురుడు లోకాలన్నీ తిరిగి ఎందరు దేవతలను వేడుకున్నా రామబాణం నుంచి తప్పించుకోలేక తిరిగి తిరిగి చివరికి రాముడినే శరణు వేడతాడు. శరణార్థిని రక్షించడం రాముని వ్రతం. ఆయన వదలిన బాణం గురితప్పదు కనుక మధ్యే మార్గంగా ప్రాణాలు తీయకుండా బాణం ఒక కన్నును ఛేదించేటట్లు అనుగ్రహించాడు. అంటే చావు తప్పి కన్ను లొట్ట పోయిందని దీని కథ.





జానకీ కుండ్

జానకీ కుండ్ : చిత్రకూట్‌కి 2 కిలోమీటర్ల దూరంలో జానకీ కుండ్ ఉంది. ఇదికూడా మందాకినీ నదీతీరాన ఉన్న మరో స్నానఘట్టం. అతి పవిత్రమైన ప్రదేశంగా భావిస్తారీ ప్రాంతాన్ని. ఇక్కడి సీతారాముల మందిరం చాలా పెద్దది. దీనిలోని పాలరాతి విగ్రహాలు ఆభరణాలతో అలంకరింపబడి చాలా అందంగా వుంటాయి. ఇక్కడే భరతుడు, గురువులు, రాముని మాతృమూర్తులు దేశ ప్రజలతో వచ్చి తిరిగి రాముని అయోధ్యకు రమ్మని కోరినట్లు చెపుతారు. అందుకే దీన్ని 'భరత్‌మిలాప్' అని కూడా అంటారు. ఇక్కడున్న ఆశ్రమాన్ని వాల్మీకి ఆశ్రమం అంటారు.

❋



రామ్‌ఘాట్

సమకాలీన రాజకీయ, సామాజిక సమస్యల అవగాహనకు మార్గదర్శి

గుడిపూడి విజయరావు

ప్రశ్న వేసిన తర్వాతనే సమాధానం కోసం ప్రయత్నించాల్సి ఉంటుంది. సమాచార సేకరణ, విశ్లేషణ, వ్యాఖ్యానం అన్నీ అప్పటికప్పుడు తయారు కావాలి. సమాధానం చెప్పే వ్యక్తి సామర్థ్యం మీదనే ఇదంతా ఆధారపడుతుంది. కొన్ని సమయాలలో వాక్చాతుర్యం, సందర్భశుద్ధి ఆదుకున్నా కీలక పాత్ర వహించేది ఆ వ్యక్తి పరిజ్ఞానం మాత్రమే. అందుచేతనే ప్రశ్నలు, సమాధానాల ప్రక్రియ క్లిష్టమైనది కాకపోయినా చాల కష్టమైనది. అయినప్పటికీ చాల విశిష్టమైనది.



నేడు దేశంలో ఉధృతంగా అమలు జరుగుతున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో అగ్రస్థానంలో ఉంది భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు). అలాగే రాజకీయ, సామాజిక ఉద్యమాలలోను ఆపార్టీ ప్రముఖ స్థానంలో ఉంది. సామ్రాజ్యవాదానికి, ప్రధానంగా అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నికరంగా నిలబడుతున్న పార్టీ సిపిఐ(ఎం). సోషలిజానికి ఎదురుదెబ్బలు తగిలినప్పుడు, మార్క్సిజం లెనినిజం అజేయం అని, సోషలిజానిదే భవిష్యత్తు అని ఎలుగెత్తి చాటిన ఘనత కూడ ఆ పార్టీదే. ఇటీవల వరకు కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఏ ప్రభుత్వానికి కనీస ఉమ్మడి కార్యక్రమం ప్రాతిపదికన మద్దతు ఇచ్చి దాని అమలుకోసం సిపిఐ(ఎం) గట్టిగా వత్తిడి చేసింది. ప్రభుత్వానికి అవసరమైన కీలకమైన మద్దతు అందిస్తూనే అధికారంలో ఎలాంటి భాగస్వామ్యం లేకుండా నిస్వార్థంగా ప్రజల ప్రయోజనాలకోసం గట్టిగా నిలబడ్డాయి సిపిఐ(ఎం) ఇతర వామపక్షాలు. కాని యుపిఏ ప్రభుత్వం ఆ కార్యక్రమానికి పూర్తిగా తిలోదకాలిస్తూ అమెరికా సామ్రాజ్యవాదంతో అణు ఒప్పందానికి, వ్యూహాత్మక పొత్తుకు ముందుకు సాగుతుండటంతో ఆ మద్దతు ఉపసంహరించుకున్నాయి. మరో వైపున దేశంలో బెంగాల్, కేరళ, త్రిపుర రాష్ట్రాలలో సిపిఐ(ఎం) నాయకత్వంలోని వామపక్ష, ప్రజాతంత్ర ప్రభుత్వాలు అప్రతిహతంగా ముందుకెళుతున్నాయి. ప్రత్యేకించి బెంగాల్‌లో మూడు దశాబ్దాలకు పైగా ప్రజల ఆదరాభిమానాలతో అధికారంలో కొనసాగుతూ చరిత్ర సృష్టించింది సిపిఐ(ఎం).

అలాంటి భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) ఆంధ్ర ప్రదేశ్ కమిటీ సిద్ధాంత పత్రిక 'మార్క్సిస్టు'లో రెండేళ్లకు పైగా 'సందేహాలు, సమాధానాలు' రూపంలో వెలువడిన వాటిని ప్రజాశక్తి బుక్ హౌస్ వారు పుస్తక రూపంలో పొందుపరిచి ప్రచురించారు. ఈ శీర్షిక నిర్వహించింది ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బివి. రాఘవులు. ఆయన పార్టీ అత్యున్నత కమిటీ పొలిట్ బ్యూరో సభ్యులు కూడ. రాఘవులు మౌలికంగా ప్రజా ఉద్యమకారుడు. ఓ ఉద్యమకారునిగా రూపొందాలంటే సంబంధిత అంశంపై నిశితమైన అధ్యయనం ఉండాలి. విశ్లేషణా సామర్థ్యం ఉండాలి. అవసరమైన నిర్మాణ దక్షత ఉండాలి. ఇవన్నీ పుష్కలంగా ఉన్న వ్యక్తి రాఘవులు. అందుచేతనే నయా ఉదారవాద, సరళీకృత విధానాల వ్యతిరేక పోరాటాలకు ఆంధ్ర ప్రదేశ్‌ను ఆయన వేదిక చేయగలిగారు. ప్రపంచ బ్యాంకు ఆదేశిత విధానాలను, వాటి పర్యవసానాలను కూలంకషంగా అధ్యయనం చేసి వాటిపై పోరాటాలకు రూపకల్పన చేసిన వ్యక్తి ఆయన. కొద్ది సంవత్సరాల క్రితం రాష్ట్రవ్యాపితంగా కొనసాగి అప్పటి ప్రభుత్వాన్నే కుదిపేసిన వీరోచిత విద్యుత్ పోరాటంలో, లక్షలాది పేదలు వువ్వెత్తున కదిలి భూమి కోసం,నీడ కోసం మహోధృతంగా ఉద్యమించిన భూపోరాటంలో ఆయన కృషి కీలకమైనది. అలాగే సామాజిక ఉద్యమాలలోను ఆయన సముచితమైన పాత్ర నిర్వహిస్తున్నారు.

ఓ వ్యాసం రాయడం తేలిక. ఓ ఉపన్యాసం చెప్పడం అంతకన్నా తేలిక. ఏమి రాయాలి, ఏం చెప్పాలి అన్న విషయాన్ని మనమే నిర్ణయించుకుంటాం. దానికి కావలసిన విషయాన్ని సేకరించుకుంటాం. మనకున్న నైపుణ్యం మేరకు పాఠకులకు, లేదా శ్రోతలకు అందచేస్తాం. దానిలో మనకు చేతనయినంత విశ్లేషణ కూడ చేస్తాం. అది పాఠకులకు చేరిందా లేదా అన్న దానితో మనకు నిమిత్తం లేదు. అర్థం కాలేదు కాబట్టి మళ్లీ రాయండి, లేదా మళ్లీ చెప్పండి అని అడిగే అవకాశం కూడ సాధారణంగా ఉండదు.

కాని ప్రశ్నలు, సమాధానాలు విషయం అలా కాదు. ఎదుటి వారు ఎలాంటి ప్రశ్న వేస్తారో సమాధానం చెప్పే వ్యక్తికి ముందుగా తెలియదు. ప్రశ్న వేసిన తర్వాతనే సమాధానం కోసం ప్రయత్నించాల్సి ఉంటుంది. సమాచార సేకరణ, విశ్లేషణ, వ్యాఖ్యానం అన్నీ అప్పటికప్పుడు తయారు కావాలి. సమాధానం చెప్పే వ్యక్తి సామర్థ్యం మీదనే ఇదంతా ఆధారపడుతుంది. కొన్ని సమయాలలో వాక్చాతుర్యం, సందర్భశుద్ధి ఆదుకున్నా కీలక పాత్ర వహించేది ఆ వ్యక్తి పరిజ్ఞానం మాత్రమే. అందుచేతనే ప్రశ్నలు, సమాధానాల ప్రక్రియ క్లిష్టమైనది కాకపోయినా చాల కష్టమైనది. అయినప్పటికీ చాల విశిష్టమైనది. ఈ విధానంలో ఎదుటి వ్యక్తి ఏం కావాలనుకుంటున్నాడో సమాధానం చెప్పే వ్యక్తికి స్పష్టంగా తెలుస్తుంది. ఫలితంగా సమాధానం కూడ సూటిగా, స్పష్టంగా చెప్పే అవకాశం ఉంటుంది. వ్యాసంలో, లేదా ఉపన్యాసంలో మాదిరి సుదీర్ఘ వివరణలకు, వ్యాఖ్యానాలకు ఇక్కడ అవసరం, అవకాశం ఉండదు. అందుచేతనే ఏ పత్రికలో నయినా పాఠకులను ముందుగా ఆకర్షించేది, ఆదరణ పొందేది ప్రశ్నలు, సమాధానాల శీర్షికే.

వివిధ అంశాలకు సంబంధించిన ప్రశ్నలను వేటికవే విభజించి ఇక్కడ పొందుపరిచారు. పార్టీ నిర్మాణం గురించిన ప్రశ్నలకు, సైద్ధాంతికపరమైన అంశాలకు సంబంధించిన ప్రశ్నలకు, కమ్యూనిస్టుపారీలో పాటించాల్సిన ప్రమాణాలు, విలువల గురించిన ప్రశ్నలు ఈ సంకలనంలో గణనీయంగానే ఉన్నాయి. ప్రస్తుతం విస్తృతంగా చర్చజరుగుతున్న తృతీయ ప్రత్యామ్నాయానికి సంబంధించిన ప్రశ్నలు కూడ దీనిలో ఉన్నాయి. మొత్తంగా ఈ పుస్తకాన్ని ఒకసారి చదివితే అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర అంశాలకు సంబంధించిన కీలకమైన విషయాలన్నీ పాఠకులకు పట్టుబడతాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

సందేహాలు
సమాధానాలు

బి.వి.రాఘవులు

వెల: 40/-, పేజీలు: 136

ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌస్,
1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్.

❊



ఆటల మీదే ధ్యాస

మా పాప వయస్సు 10 సంవత్సరాలు. బాగా అల్లరి చేస్తుంది. ఎంతసేపూ ఆటల మీదే ధ్యాస. దీని వల్ల చదువు దెబ్బతింటోంది. మార్కులు తగ్గుతున్నాయి. ఏమి చేయాలి?

శ్రీలక్ష్మి, గుంటూరు.

తొమ్మిది, పదకొండు వయసుని 'పిటిన్' వయసుగా పేర్కొంటారు. ఈ వయసులో పిల్లలు మిడిల్ స్కూలుకెళ్తుంటారు. "పెద్దవుతున్నావు. నీ హోంవర్కు నీకు తెలియదు! అల్లరి చేయకుండా బుద్ధిగా వుండలేవా... ఇంకా పసిపిల్లలతో ఆ గంతులేమిటి?" అనే మాటలు చాలా ఇళ్లలో విన్పిస్తూనే వుంటాయి. ఇలా మీరు అంటున్నారేమో పరిశీలించుకోండి. సాధారణంగా చిన్నపిల్లల గురించి పట్టించుకున్నట్లుగా, ఈ వయసు పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపరు. అది అసలు మంచి పద్ధతి కాదు. బాల్యం నుంచి యుక్త వయసులో ప్రవేశించే ముందు దశ ఇది. ఈ వయసులో మీరు పాప పట్ల అధిక శ్రద్ధ చూపాలి. మీరు చూపే శ్రద్ధ, సరైన మార్గదర్శకత్వం చక్కని ప్రగతిని సాధిస్తూ మంచి భవిష్యత్తు దిశగా పయనిస్తుంది. పిల్లల పెంపకంలో ఏ వయస్సు అవసరాలు ఆ వయసుకుంటాయి. అవి తెలుసుకొని నడుచుకుంటే మంచి మంచి ఫలితాలు వస్తాయి.

లెక్కలంటే భయం

నేను ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నాను. అన్ని సబ్జెక్టులు బాగా చదువుతాను. లెక్కలు చేయాలంటే భయం. దానితో లెక్కలు అసలు చెయ్యడం లేదు. ఎలా నేర్చుకోవాలో సలహా ఇవ్వగలరు?

విఘ్నేష్, రామగుండం.

పుట్టుకతోనే ఈ ప్రపంచం గురించి తెలుసుకోవాలన్న తపన వల్లనే మనం కనుగొంటాం, గుర్తుంచుకుంటాం. చిన్నతనంలో ఈ ప్రపంచమంతా మనల్ని నమ్ముతున్నట్లే అనిపిస్తుంది. ఆ దశలో స్వేచ్ఛగా వుంటాం. క్రమంగా రోజులు మారిపోయి. మనలను క్రమబద్ధీకరించే నేపథ్యంలో మనం 'పర్‌ఫెక్ట్' కాదు అని చెప్పడం మొదలవుతుంది. దానితో ఏదో ఒక భయం ఏర్పడుతుంది. నేర్చుకోవాల్సిందిగా ప్రేరేపించే అంశాలను మనం నేర్చుకోనంత మాత్రాన అభ్యసన సామర్థ్యమే లేనట్లు కాదు. మీరు లెక్కలు రావని అనుకోవటం వల్ల లెక్కలు రావేమోనన్న అపనమ్మకం ఏర్పడిపోయి లెక్కలు నేర్చుకోలేకపోతున్నారు. అంతేగాని నేర్చుకునే సహజసిద్ధమైన సామర్థ్యం మిమ్మల్ని విడిచి పెట్టి ఎక్కడికీపోదు. రాంగ్ ప్రోగ్రామింగ్ వల్ల తాత్కాలికంగా అది తెరమరుగున వుంటుంది. ప్రతి రోజు మనం



లేచిన దగ్గర నుంచి పడుకునే వరకూ లెక్కలతోనే ఎక్కువగా పని ఉంటుంది. నేను లెక్కలు చెయ్యగలను అనే నమ్మకాన్ని ఏర్పరుచుకోండి. వాటిమీద దృష్టి పెట్టి చెయ్యడానికి ప్రయత్నం చెయ్యండి. మీ ప్రయత్నమే మిమ్మల్ని మరింత బాగా లెక్కలు చేసే విధంగా ప్రోత్సహిస్తుంది.

స్కూలుకెళ్లనని మొండికేస్తే...

మా బాబు 3వ తరగతి చదువుతున్నాడు. నర్సరీ నుండి ఏ రోజు స్కూలుకు ఎగనామం పెట్టని బాబు పాఠశాలకు వెళ్ళనని మొండికేస్తున్నాడు. మార్కులు బాగానే వస్తాయి. నాకు ఆందోళనగా ఉంది. దీనికి కారణం ఏమిటి?

మాధవి, విజయవాడ.

మీ బాబు పాఠశాలకెళ్ళటానికి అయిష్టత చూపుతుంటే కొట్టో, భయపెట్టో పంపే బదులు సమస్య మూలాలను తెలుసుకునే ప్రయత్నం చేయండి. తోటి పిల్లలు ఆట పట్టించడం, లేదా టీచరు భయ పెట్టడం లాంటి కారణాలున్నా పిల్లలు స్కూలుకు వెళ్లడానికి భయపడుతుంటారు. పక్క పిల్లలు ఇంకొకరి పుస్తకాలు తీసి మరొకరి బ్యాగ్‌లో పెట్టి దొంగతనం చేశాడంటూ టీచర్లకు చెప్పి మందలిస్తుంటారు. టీచర్లు హడావిడిలో గుట్టు తెలుసుకోకుండా పిల్లలకు పనిష్‌మెంట్ ఇస్తుంటారు. అప్పుడప్పుడు పాఠశాలకు వెళ్లి వాకబు చేయండి. దృష్టి లోపం, వినికిడి లోపం, నరాల వీక్‌నెస్ వంటి సమస్యలు ఏమి ఉన్నాయో పరిశీలించండి. ఈ సమస్యలున్న పిల్లలు తరగతిలో వెనుకబడతారు. కుటుంబంలో అత్యంత ఆప్తులను కోల్పోయిన వారు పాఠశాలకు వెళ్లడానికి అయిష్టత చూపుతారు. తల్లిదండ్రుల నుంచి ప్రేమ తగ్గినట్లు అనిపించినా ఇలా చేస్తుంటారు. పిల్లలను ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు జరిపించండి. దానితో సమస్య ముందే బయట పడి నష్టం కలిగించకుండా ఉటుంది. మీ బాబులో ఏమన్నా ఉంటే వెంటనే పరిష్కరించండి. అప్పుడు బాగా చక్కగా స్కూలుకి వెళతాడు.

✻

మూలం : **బరీ మై హార్ట్ ఎట్ ఊండెడ్ నీ (డీ బ్రౌన్)**

తెలుగు సేత: **ముక్తవరం పార్థసారథి**

జార్జ్ క్రూక్

జరిగిన కథ:
చాలా రోజులుగా, మెక్సికోలోకి ప్రవేశించటానికి ఒక 'సాకు' కోసం నిరీక్షిస్తున్న క్రూక్, నమ్మకస్తుడైన అనుచరులతో ఒక "అడ్వాన్స్ కంపెనీ" ఏర్పాటు చేసుకున్నారు. సుమారు యాభైమంది సైనికులు, పౌరులు, మరో రెండు వందల యాభైమంది అపాచీలు అందులో సభ్యులు (ఈ అపాచీలందరూ ఎప్పుడో ఒకప్పుడు మెక్సికో దాడుల్లో పాల్గొన్నవారే). 1883 ప్రథమార్థంలో ఈ కంపెనీలోని కొందరు సరిహద్దుకు యాభైమైళ్ల దూరంలో ఉన్న (అరిజోనా) సదరన్ పసిఫిక్ రెయిల్‌రోడ్‌కు చేరుకున్నారు.

అమెరికన్ డేగ

66వ భాగం

సీజన్ వెన్ దిలీవ్స్ ఆర్ డార్క్ గ్రీన్ (మేనెల) లో పశువుల మందల కోసం మెక్సికన్ రాంచర్లమీద దాడి చేశాడు జెరోనిమో. సైనికుల నుండి ప్రతిఘటన ఎదురయ్యింది కానీ, అతని ధాటికి తట్టుకోలేక తీవ్ర నష్టాలతో బారక్సుకు తిరిగి వెళ్లక తప్పలేదు. అపాచీలు బేస్‌క్యాంప్‌కు చేరుకుంటున్నప్పుడు గ్రేవూల్ఫ్ (క్రూక్), క్యాంపును స్వాధీనం చేసుకుని స్త్రీలనూ, పిల్లల్నీ బంధించాడని జెరోనిమోకు వార్త చేరవేశాడొక గార్డు.

ఆ సంఘటన గురించి జెరోనిమో కజిన్ సోదరుడు జేసన్ బెట్జ్‌నిట్జ్ కథనం ఇలా రికార్డు చేశారు. "గ్రేవూల్ఫ్‌తో శాంతి చర్చలు జరపమని తన సీనియర్ సలహాదార్లిద్దరిని పంపాడు జెరోనిమో. వాళ్లు జనరల్ క్రూక్ క్యాంపుకెళ్లి సుదీర్ఘమైన సమావేశం జరిపారు. ఆ చర్చల సారాంశం తెలియదు కానీ, తరువాత మేం జనరల్ సైనికులకు లొంగిపోయాం".

అయితే, సరెండర్‌కు ముందు, క్రూక్ తో మూడు దఫాలు చర్చలు జరిపాడు జెరోనిమో. అతను కూడా శాంతినే కోరుకుంటున్నాననీ, సాన్ కార్లోస్‌తో వున్న దుష్ట శ్వేతజాతి అధికారుల అకృత్యాలు సహించలేక ఈ తిరుగుబాటు చేయవలసి వచ్చిందని స్పష్టంచేశాడు. "జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పుడు రిజర్వేషన్‌కు రండి. మీకే ఇబ్బందులూ కలుగకుండా చూసే బాధ్యత మాది" అంటూ స్నేహ హస్తం అందించాడు క్రూక్. చిరికాహువాలు అంగీకరించారు. కానీ, రిజర్వేషన్లో పొలం పనులూ, పశువుల పెంపకం చేపట్టి ఎవరి కూలీ వాళ్లే సంపాదించుకోవాలి. "మిమ్మల్ని నిరాయుధులం చెయ్యం" అని వాగ్దానం చేశాడు జనరల్.

జెరోనిమోకు క్రూక్ వైఖరి నచ్చింది. కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడతాడీ తెల్లమనిషి. అతడి మంచితనాన్ని పరీక్షించాలనుకుని ఓ తిరకాసు పెట్టాడు జోరోనిమో. వేటలో, స్వంత వ్యవహారాల్లో తన వాళ్లంతా చెల్లాచెదరై దూరప్రాంతాలకు తరలిపోయారు. అందర్నీ పోగు చెయ్యటానికి కొన్ని నెలలు పడుతుంది. అప్పటిదాకా, తనూ, తన అనుచరుడు చాటో ఇక్కడే ఉంటారు. "అందరం కలిసే సాన్ కార్లోస్‌కు వస్తాం".

చిరునవ్వుతో ఈ ప్రతిపాదనని అంగీకరించాడు క్రూక్. ఈసారి ఆశ్చర్యపడటం జెరోనిమో వంతైంది. మే, 30 నాడు ఉత్తరదిశగా చిరికాహువాల ప్రయాణం ప్రారంభమైంది. 251 స్త్రీలు, పిల్లలు, 123 మంది యోధులు లాకో, "మంగాస్ కొలరాడో" కుమారుడు మంగాస్, చిహువాహువా, బొనిటో, ముసలి నానా కూడా బృందంలో ఉన్నారు. జెరోనిమో, చాటోలు తమ వాళ్లకు వీడ్కోలు పలికారు.

ఎనిమిది నెలల తర్వాత, చేసిన వాగ్దానాన్ని నిలుపుకున్నారు చిరికాహువా నాయకులు. ఫిబ్రవరి 1884లో జెరోనిమో, చాటోలు సరిహద్దుదాటి సాన్ కార్లోస్ చేరుకున్నారు. దురదృష్టవశాత్తూ జెరోనిమో ఒక పొరపాటు చేశాడు. మెక్సికోలో దొంగిలించిన పశువుల మందను తన వెంట తీసుకుని సాన్‌కార్లోస్‌కు చేరుకున్నారు. అతని దృష్టిలో ఇది తప్పు కాదు. తనవాళ్లకు ఆహారం తీసుకొస్తున్నాడు. కానీ అధికారులు ఈ నేరాన్ని ఉపేక్షించలేరు కదా. గ్రేవూల్ఫ్ ఆ సంచిని జెరోనిమో నుండి స్వాధీనం చేసుకుని అమ్మగా వచ్చిన 1762.50 డాలర్లను పశువుల యజమానులకు అందచెయ్యమని మెక్సికన్ ప్రభుత్వాన్ని కోరాడు" అని వాంగ్మూలం ఇచ్చాడు జేసన్ బెట్జ్‌నెజ్.

రిజర్వేషన్లో ఏడాదిపాటు శాంతి భద్రతలకు ఏ విఘాతం కలగలేదని గర్వంగా ప్రకటించుకున్నాడు క్రూక్. సాన్ కార్లోస్‌ను అభివృద్ధి చేయటంలో జెరోనిమో, చాటోలు పోటీ పడ్డారు. ఇండియన్లకు రేషన్ల సరఫరాలో ఏ ఇబ్బందీ కలగకుండా తన అధికారుల మీద ఓ కన్నేసుంచాడు క్రూక్. కానీ, రిజర్వేషన్ వెలుపల, సైనిక స్థావరాల్లో క్రూక్ మీద విమర్శ వెల్లువెత్తింది. అతడు ఇండియన్లను నెత్తికెక్కించుకుంటున్నాడు. స్థానిక తెగల పట్ల పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని క్రూక్ చేసిన ఆరోపణలకు అతడిమీద ప్రతీకారం తీర్చుకుంది ప్రెస్. అతడు మెక్సికోలోనే చిరికాహువా నాయకుడు జెరోనిమోకు లొంగిపోయాడనీ, ఇప్పుడు అధికారమంతా ఇండియన్లదేననీ నీలివార్తలు ప్రచురించాయి. ఇక, జెరోనిమో మీద ప్రత్యేకంగా కక్ష గట్టాయి. అతడు నరరూప రాక్షసుడు, తెల్లవాళ్ల నెత్తురు తాగటానికి అలవాటుపడ్డాడు. ఈ దేశద్రోహి చెయ్యని నేరం లేదు. ఎవరికైనా దొరికితే వాణ్ణి ఉరితీయవచ్చు. లేదా చిత్రవధ చేసి చంపవచ్చు. ప్రభుత్వం తమ హక్కుల్ని రక్షించలేనప్పుడు, ప్రజలే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవటంలో తప్పులేదు.

చిరికాహువాల అధికారిక ప్రతినిధి (దుబాసీగా కూడా వ్యవహరిస్తుంటాడు) మికీ ఫ్రీ, జెరోనిమోకే వార్తా కథనాలన్నీ చదివి వినిపించాడు. "మంచి చేస్తున్న వాళ్లమీద బురద చల్లటం అన్యాయం" అని బాధపడ్డారు ఇండియన్లు.

(మొక్కజొన్న) నాట్లు వేసే సమయం (1885 వసంత కాలం) ముగిసిన కొన్నాళ్లకు చిరికాహువాలలో అసంతృప్తి రాజుకుంది. ఎవరికీ చేయడానికి పనేమీ కల్పించలేకపోయారు అధికారులు. పిల్లలు, పెద్దలని తేడాలేకుండా అందరూ జూదం, పనికిరాని తగువులు, తాగుడు (టిస్విన్ బీర్) లో మునిగారు. రిజర్వేషన్‌లో టిస్విన్ బీరు నిషిద్ధం. కానీ మొక్కజొన్నలు పులియబెట్టి, కాచి కడవల నిండా తయారు చేసుకోవడం వాళ్లకిష్టమైన వ్యసనం. స్వేచ్ఛకు దూరమైన వ్యక్తులు మత్తులోనే దాన్ని వెతుక్కుంటారు.

మే 17 నాటి రాత్రి, పీకలదాకా టిస్విన్ తాగిన జెరోనిమో, మంగాస్, చిహువాహువా, ముసలినానాలకు వున్నపళంగా మెక్సికో వెళ్లాలనిపించింది. చాటోను కూడా వెంట తీసుకుపోవాలనుకున్నారు. కానీ స్పృహలోనే ఉన్నందువల్ల (ఆనాడు తాగలేదు) నిరాకరించాడు. జెరోనిమోకు కోపం వచ్చింది. ఆప్తమిత్రుడని కూడా చూడకుండా (మందు ప్రభావం) చాటోతో భయంకరంగా పోట్లాడాడు. చివరికి అందరూ వచ్చి విడదీయాల్సి వచ్చింది. తొంభైరెండు మంది స్త్రీలు, పిల్లలు, ఎనిమిది మంది బాలురు, ముప్పై నాలుగు మంది పురుషులతో ప్రయాణం ప్రారంభించాడు జెరోనిమో. కోపం ఇంకా చల్లారలేదేమో, సాన్ క్లారోస్ సరిహద్దుల్లో టెలిగ్రాఫ్ వైర్లు తెంచివేసి మరీ వెళ్లాడు.

ఈ అనూహ్య పరిణామానికి తెల్లవాళ్లు, అపాచీలు, వివిధ కారణాలు చూపించారు. అప్పటిదాకా సుహృద్భావ వాతావరణంలో ప్రశాంతంగా సాగుతున్న రిజర్వేషన్ ఎందుకిలా మారింది? ఇదంతా టిస్విన్ ప్రభావం అన్నారు కొందరు. "పత్రికల్లో తమ గురించి వస్తున్న కథనాలకు భయపడి ఇలా ప్రవర్తించారు చిరికాహువాలు" అన్నారు మరికొందరు. "నేరాలు చేసిన వాళ్లను గొలుసులతో బంధించి సాన్‌క్లారోస్‌కు ఈడ్చుకు రావటం చాలామంది ఇంకా మరిచిపోలేదు. మళ్లీ అలాంటి శిక్షలే అనుభవించాల్సి వస్తుందని పారిపోయారు. కాబోలు" అంటూ సాక్ష్యం చెప్పాడు జేసన్ బెట్జినెజ్.

ఆ సంఘటన గురించి జెరోనిమో ఇచ్చిన వివరణను ఇలా రికార్డు చేశారు. "నన్ను అరెస్టు చేయబోతున్నారని వాడిస్కే (ఒక ఇండియన్) కొన్నాళ్ల క్రితమే చెప్పాడు. నేను నేరమేమీ చెయ్యలేదు. వదంతులిలాగే ఉంటాయని నమ్మలేదు. ఆ తర్వాత మంగాస్ భార్య, హ్యూమెరా కూడా అదే విషయం ధృవ పరిచింది. అరెస్టు చేసి గార్డ్‌హౌజ్‌లో (జైలు) పెడతారట. అమెరికన్, అపాచీ సైనికులు, చాటో, మికీఫ్రీలు కూడా నన్ను ఉరితీయటం ఖాయమని చెప్పారు. నేను వెళ్లిపోవటానికి కారణం అదీ".

మొత్తం మీద జెరోనిమో పలాయనంతో అనేక వదంతులు వ్యాపించాయి. "అదుపు తప్పిన అపాచీలు" అంటూ పతాక శీర్షికలు ప్రచురించాయి పత్రికలు. జెరోనిమో మరణమే సమస్యకు పరిష్కారమని పాఠకులను నమ్మించాయి. అతడి వేట కోసం, సైనిక చర్యలు ప్రారంభిస్తే (ఆహారం, ఇతర వస్తువులు సప్లై చేసే) కాంట్రాక్టర్ల పంట పండుతుంది. "అమాయకులు, నిరాయుధులైన" తెల్లవాళ్లను రక్షించటానికి జనరల్ క్రూక్ తక్షణం సైనిక చర్య చేపట్టాలని ఒత్తిడి తెచ్చాయి. అపాచీలందరూ నరహంతకులని ప్రజాభిప్రాయం సృష్టించాయి. జెరోనిమోకు ఎవరితోనూ తగువు పెట్టుకోవటం ఇష్టంలేదు. వీలైనంత త్వరగా సరిహద్దు దాటి మెక్సికోలోని సియెరా మేడ్రేకు చేరుకోగలిగితే చాలు. రెండు రోజులు, క్షణం ఆగకుండా ప్రయాణం చేశారు చిరికాహువాలు. దారిమధ్యలో చిహువాహువా మనసు మార్చుకున్నాడు. 'మెక్సికో కన్నా రిజర్వేషనే క్షేమం' అని తన అనుచరులను నమ్మించాడు. వెనుదిరిగిన ఈ నాయకుడికి వెంబడిస్తున్న సైనికులతో యుద్ధం చేయక తప్పలేదు. ఇరువైపులా ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరిగింది. ఈ దారుణానికి కారణం 'జెరోనిమో' అనుకున్నారందరూ. ఎందుకంటే అరిజోనాలో ఎవరికీ 'చిహువాహువా' పేరు కూడా తెలియదు.

కొంత కాలంగా టూసన్‌లాచీ, ఇతర రాజకీయ ప్రముఖులు ఇండియన్లమీద సైనిక చర్యలు చేపట్టాలని తెస్తున్న వత్తిడిని ప్రతిఘటించటానికి ప్రయత్నించాడు క్రూక్. రాజీ మాత్రమే ఉభయ పక్షాలకూ శ్రేయస్కరమని అతడికి తెలుసు. సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు. దానికి చిరికాహువాలు కూడా సుముఖమే. కానీ , స్థానిక పౌర ప్రముఖులను తృప్తి పరచటానికి, ప్రతి ఫోర్టు నుండీ కొందరు అశ్వికులను ఇండియన్ల దిశగా పంపించాడు. సుహృద్భావ పూర్వకంగా చేసిన ఈ ప్రయత్నానికి అపాచీలు కూడా సహకరిస్తారని కూడా విశ్వసించాడు. చిరికాహువాలు కూడా సైన్యానికే సమస్యలూ సృష్టించలేదు. చాటో, కాచైస్ చిన్న కుమారుడు అల్చైస్‌లు జెరోనిమోను వెదకటానికి స్వయంగా కదిలివచ్చారు.

ఆకు రాలు కాలం సమీపించింది. తన ప్రయత్నంలో క్రూక్ మరోసారి మెక్సికోలోకి ప్రవేశించక తప్పదు. వాషింగ్టన్ నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎలాగైనా ఇండియన్లను లొంగదీసుకోవాలి. పారిపోవాలని ప్రయత్నించిన వాళ్లను ప్రాణాలతో వదలకూడదు.

ఇంచుమించు అదే సమయంలో సియెరా మేడ్రే కూడా సురక్షిత స్థావరం కాదని చిరికాహువాలు గ్రహించారు. మెక్సికన్ సైనికులు వాళ్లకోసం అక్కడ పొంచి వున్నారు. 'ముందు నుయ్యి, వెనుక గొయ్యి' లాంటి సమస్య అది. మెక్సికన్ సైనికులు మారు మాట లేకుండా, కనిపించిన వాళ్లను కనిపించినట్టే కాల్చి చంపేస్తారు. అమెరికన్లు, తనను బందీలుగా పట్టుకుంటారు. చాటో, అల్చైస్‌లు చర్చలు జరిపి లొంగిపోవటానికే జెరోనిమోను ఒప్పించగలిగారు.

లొంగిపోవటానికి సుముఖంగా లేని అపాచీ నాయకులు, మార్చి 25, 1886 నాడు సరిహద్దుకు సమీపంలో ఉన్న కానన్ డిలా ఎంబుడాస్ వద్ద క్రూక్‌తో చర్చలు

ప్రారంభించారు. మూడురోజుల పాటు సుదీర్ఘమైన ఉపన్యాసాలు చేసి చివరికి సరెండర్ కావటానికి అంగీకరించారు. అయితే, బేషరతుగా లొంగిపోవాలన్నాడు క్రూక్. ఆ మాటే వాళ్లకర్థం కాలేదు."బహుశా మమ్మల్ని తూర్పు ప్రాంతానికి అంటే ఫ్లోరిడా వైపు తరలించి అక్కడి జైళ్లలో నిర్బంధిస్తారు" అని వివరించాడు క్రూక్. రెండేళ్ల తర్వాత తమను తిరిగి రిజర్వేషన్‌కు తీసుకువస్తానంటే లొంగిపోతున్నారు నాయకులు.ఈ ప్రతిపాదన సబబుగానే ఉందనిపించి, ప్రయత్నిస్తానని హామీ ఇచ్చాడు క్రూక్. యుద్ధంకన్నా, షరతులతో కూడిన లొంగుబాటే అభిలషణీయం. తన పరపతి ఉపయోగించి, వాషింగ్టన్ను కూడా ఒప్పించవచ్చు.

"నన్ను నేను నీ ముందర సమర్పించుకుంటున్నాను. మీరేమైనా చేసుకోండి. నేనడ్డుపెట్టను. ఒకప్పుడు స్వేచ్ఛామారుతంలా ఈ నేలంతా కలియ తిరిగిన వాణ్ణి. ఇప్పుడు మీకు లొంగిపోతున్నాను" అంటూ ఆయుధాలు కింద పడేశాడు జెరోనిమో.

'దారితప్పిన' మరికొందరు చిరికాహువా సోదరుల పట్లకూడా కఠినవైఖరి విడనాడాలని క్రూక్‌ను అర్థించాడు అల్చైస్. "అందరూ మంచి మిత్రులే. అంతా ఒక కుటుంబంలా బతికాం. స్వేచ్ఛకోసం పోరాడామే తప్ప ఎవరికీ హాని తలపెట్టలేదు. చిరికాహువా తెగ ఒక జింకలాంటిది. చంపి, ఏ భాగానికాభాగం తింటాం. కానీ, అన్నీ కలిస్తే ఒకటే శరీరం. ఇప్పుడు మీతో కలిసి ప్రయాణిస్తాం. మీరిచ్చిన నీళ్లు తాగుతాం. ఇక పర్వతాలలో తల దాచుకోం. లొంగిపోయిన వాడికి ప్రాణభయముండదు. మా కష్టసుఖాలకు మీదే బాధ్యత. ఇంతవరకూ మేం మీకు అబద్ధాలు చెప్పలేదు. మీరు కూడా మాకు అబద్ధాలు చెప్పలేదు. ఇద్దరం కలిసి నిజాయితీగా జీవితం కొనసాగిద్దాం. ఇప్పుడు మీరు ఫోర్ట్ బోవీ వైపుకు కదులుతున్నారు కదా. ఇవి నా మాటలుగా అక్కడ వాళ్లకు చెప్పండి" అంటూ తన ఉపన్యాసం ముగించాడు అల్చైస్.

ఇంకా వుంది....

నమిత తెలుగులో 'జెమిని', 'సొంతం', 'నాయకుడు' చిత్రాల్లో కథానాయికగా నటించి తమిళంలో స్థిరపడింది. తమిళ అభిమానులు ఆమెకు గుడి కట్టేంత ఆదరణను సొంతం చేసుకుంది. రీమేక్ చిత్రం 'జగన్మోహిని' ద్వారా తెలుగులో రీ ఎంట్రీ ఇచ్చింది. పాత 'జగన్మోహిని'లో జయమాలిని పాత్రను ఇప్పుడు తను పోషిస్తోంది. తన అభిమానులు, పెళ్ళి, రాజకీయాలు, గుడి గురించి ముచ్చటించింది. ఆ వివరాలు నమిత మాటల్లోనే ...

శిల్పాలు నాజూగ్గా... సన్నగా ఉండవు కదా!

మీ గురించి....

మా తల్లిదండ్రులకు నేనొక్కదాన్నే. నాన్న బిజినెస్‌మ్యాన్. అమ్మ గృహిణి. ఇంగ్లీష్ లిటరేచర్‌లో డిగ్రీ చేశాను. కొంతకాలం పిల్లలకు స్విమ్మింగ్ నేర్పాను. 1998లో 'మిస్ సూరత్'గా ఎంపికయ్యాను. 2001లో మిస్ ఇండియా కిరీటం కోసం జరిగిన పోటీలో ఫోర్త్ రన్నరప్‌గా నిలిచాను. ఈక్రమంలో నాకొచ్చిన పబ్లిసిటీ పలు పెద్ద బ్రాండ్‌లకు మోడల్‌గా నిలిచేటట్లు చేసింది. దర్శకుడు సిద్ధిక్ దర్శకత్వంలో వచ్చిన మలయాళం చిత్రం ద్వారా వెండి తెరకు పరిచయమయ్యాను. ఈ సినిమా పలు దక్షిణాది భాషల్లో నటించే అవకాశాలను తెచ్చిపెట్టింది.

చాలాకాలం నుంచి తమిళ చిత్రాలకే పరిమితమవుతున్నారే?

తమిళ ప్రేక్షకులు నన్ను తమలో ఒకదానిలా ఆదరిస్తున్నారు. దీంతో కోలీవుడ్ అంటే నా మనసులో ప్రత్యేక స్థానం ఏర్పడింది. నన్ను ఇంతగా అభిమానించే ప్రేక్షకుల కోసం ఏదో ఒకటి చేయాలి. కానీ తప్పుడు హామీలు ఇవ్వడానికి నేను రాజకీయనాయకురాలిని కాదే! నా శాయశక్తులా వాళ్ళకి ఏదో ఒకటి చేస్తాను. అభిమానం చూపించే వారిని ఎవరు వదులుకుంటారు చెప్పండి.

తమిళ ప్రేక్షకుల అభిమానం చూరగొనడానికి ప్రత్యేక కారణం ఏమైనా ఉంది?

తమిళనాడే కాదు... ప్రతి చోటా చక్కని ఆదరణ లభిస్తోంది. కానీ తమిళ ప్రజల మనసులో నేను నటిగా కంటే ప్రత్యేక స్థానం ఉంది. నేనూ వాళ్ళలో ఒకదానిలా ఉండడానికి ఇష్టపడతాను. నా సక్సెస్‌కు ప్రత్యేక కారణాలంటూ ఏవీ లేవు. డిమాండ్, సప్లయ్ సిద్ధాంతాన్ని ఫాలో అవుతాను. ఒక నటిగా నా హద్దులు నాకు తెలుసు.

మీ తోటి కథానాయికల్లా 'జీరో సైజ్' బాడీ మెయిన్‌టేన్ చేయాలనిపించడంలేదా?

ఇతరుల గురించి పట్టించుకోను. నా కోసం నేను జీవిస్తా. నేను లావుగా ఉన్నాననుకోవడం లేదు. మిగతా హీరోయిన్ల మాదిరి సన్నగా, నాజూగ్గా కాకుండా బొద్దుగా ఉన్నాననే కదా మీ ఉద్దేశం... దేవుడు నాకు మంచి ఫిజిక్ ఇచ్చాడు. అజంతా, ఎల్లోరా గుహలపై శిల్పాలను చూస్తే మీకే అర్థమవుతుంది. వాటిలో ఏవీ సన్నగా, నాజూగ్గా కనబడవు. శిల్పులు తెలివితక్కువవారు కాదు కదా! అందమైన అమ్మాయంటే ఏమిటో వాళ్ళకి తెలుసు. ఆ శిల్పాలంటే నాకిష్టం. అసలు నా అందాన్ని ఎందుకు చెడగొట్టుకోవాలి?

పెళ్ళి సంగతి?

కళ్యాణమొచ్చినా... కక్కొచ్చినా ఎవరూ ఆపలేరు కదా. భవిష్యత్తు గురించి నో కామెంట్.

పెళ్ళి చేసుకుంటే పేరు, ఇమేజ్, అందం తగ్గుతాయని భయపడుతున్నారా?

పెళ్ళి చేసుకుంటే అందం తగ్గుతుందని మీకెవరు చెప్పారు? పెళ్ళి చేసుకున్న తర్వాత కూడా ఐశ్వర్యారాయ్, సిమ్రాన్ అందంగా లేరా? ఐశ్వర్య ఇప్పటికీ అందాల రాణే. సిమ్రాన్ అందం అద్భుతం.

మీ బలం?

ఆధ్యాత్మిక చింతనతో జీవిస్తుంటా.

ఆధ్యాత్మిక చింతన అంటే...

మంచిగా ఆలోచించడం... శాంతియుతంగా జీవించడం.

మీకు గుడి కడుతున్నారని విన్నాం. ఎంత వరకు వచ్చింది?

అభిమానులొచ్చి 'మీకు మూడు గుళ్ళు కడదామని అనుకుంటున్నాం' అని అడిగారు. వాళ్ళకు ఏం సమాధానమివ్వాలో తెలీడం లేదు. వాళ్ళ కోరికను తిరస్కరించలేను. అవుననీ చెప్పలేను. సంకట స్థితిలో పడేశారు. వారి అభిమానాన్ని నిరుత్సాహపరచకూడదనే నిర్ణయించుకున్నాను.

మూడు గుళ్ళు ఎక్కడెక్కడ కడతారు?

కోయంబత్తూర్, మధురై, ఇంకోటి ఇంకా నిర్ణయించాల్సివుందట.

గతంలో అభిమానులే కుష్బూకి గుడి కట్టి, వాళ్లే దాన్ని పడగొట్టారు. ఈ నేపథ్యంలో రిస్క్ తీసుకుంటున్నారేమో!

అవును. వీటి గురించి ఆలోచించాను. కానీ అభిమానుల అభిమానానికి గుర్తుగా ఉంటుందని ఒప్పుకున్నాను.

రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం...

రాజకీయాల్లోకి రావాలన్న కోరిక లేదు. ప్రజల్లో ఒక దానిలా ఉంటూ... సేవ చేసే శక్తిని ప్రసాదించమని ఆ దేవుణ్ణి కోరుకుంటున్నాను. ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలొక్కటే మార్గం కాదు.

ఎం.జి.ఆర్, ఎన్.టి.ఆర్, జయలలిత సినిమారంగం నుంచి రాజకీయరంగంలోకి వచ్చినవాళ్ళే కదా! వీళ్ళని ఆదర్శంగా తీసుకుని రావచ్చుకదా!

రాజకీయ మాధ్యమానికి నేను సరితూగను. ప్రస్తుతం పని చేస్తున్న కెరీర్‌పైనే దృష్టి అంతా.

బాలీవుడ్‌కు వెళ్ళే ఉద్దేశం ఉందా?

లేదు. అటువైపు ఆలోచించను కూడా.

ఉత్తరాది నుంచి దిగుమతి అవుతున్న కథానాయికలపై మీ కామెంట్?

కోలీవుడ్, టాలీవుడ్‌లో కథానాయికల కొరత ఉన్న ఈ తరుణంలో ఇదొక మంచి పరిణామమే.

'నమిత పిసినారి' అన్న కామెంట్ గురించి...

ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ఒకటికి పదిసార్లు ఆలోచించే నేను డబ్బు విషయంలో ఇక ఎన్నోసార్లు ఆలోచిస్తానంటారు! 'పిసినారి' అన్న బిరుదు ఇచ్చినా నాకొచ్చిన నష్టం లేదు.

❋

ఆరోగ్యం

డా॥ బిబి ప్రసాదరాజు,
ఇ.ఎన్.టి కన్సల్టెంట్, హైదరాబాద్.

వర్షాకాలంలో చెవిలో సోకే 'ఓటో మైకోసిస్'



బ్యాక్టీరియా, ఫంగై, వైరస్‌ల వల్ల సూక్ష్మాతి సూక్ష్మమైన క్రిములు శరీరంలోకి ప్రవేశించే అవకాశం ఉంటుంది. ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు మునుపటి కంటే ఈ మధ్య కాలంలో ఎక్కువగా వస్తున్నాయి. చాలా శక్తివంతమైన, ఎన్నో రకాల యాంటీ బయాటిక్స్‌ను విపరీతంగా వాడటం, సుగర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య నానాటికీ ఎక్కువ అవుతుండటం వంటివి దీనికి కారణం. ఈ రెండింటి వల్ల ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా సోకడానికి అవకాశం ఉంది. చెవికి వచ్చే ఇన్‌ఫెక్షన్ ఓటో మైకోసిస్ గురించి తెలుసుకుందామా...

చర్మానికి, శరీరంలోని ఇతర అవయవాలకు ఫంగస్ వల్ల ఇన్‌ఫెక్షన్లు సోకే విధంగానే చెవిలో కూడా ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు సోకవచ్చు. దీన్నే 'ఓటో మైకోసిస్' అంటాం. చెవి మూడు భాగాలుగా ఉంటుంది. బయట చెవి మధ్య చెవి, లోపలి చెవి. బయటి చెవి కర్ణభేరి వరకూ ఉంటుంది. కర్ణభేరి నుండి లోపల ఎముక వరకూ వుండే గాలి గదిని 'మధ్య చెవి' అంటారు. ఎముక లోపల వుండేది 'లోపలి చెవి'. అందులో శబ్దాన్ని గ్రహించే స్టేషన్ (కాక్లియ), వెస్టిబ్యూల్ ఉంటాయి.

బయట చెవికి ఫంగల్ ఇన్‌ఫెక్షన్ రావడం సర్వసాధారణం. ఎక్కడైతే వేడి, తేమ ఎక్కువగా ఉంటాయో అక్కడ ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు వస్తాయి. అవి ఒకసారి సోకితే నయం చేయడం కొంచెం కష్టం. చెవిలో ఆ ప్రాంతాన్ని తేమ లేకుండా శుభ్రపరిచి యాంటీ ఫంగల్ డ్రాప్స్ రెగ్యులర్‌గా వేస్తూ ఉంటే క్రమంగా ఇది నయమవుతుంది.

ఫంగస్ రకాలు

'ఓటో మైకోసిస్'ను కలుగజేసే ఫంగస్‌లు అనేక రకాలున్నాయి. కొన్ని నల్లగా బొగ్గులాగా ఉంటాయి. కొన్ని తెల్లగా దూదిలాగా ఉంటాయి. సాధారణంగా ఓటో మైకోసిస్‌కు యాస్పర్ జిల్లస్, కాండికా, మ్యూకార్ మైకోసిస్‌లు కారణం అవుతుంటాయి. ఇవి మెత్తగా, తడిగా ఉంటాయి. మైక్రోస్కోప్‌లో 10 శాతం పొటాషియం హైడ్రాక్సైడ్‌తో కలిపి చూస్తే వీటిని గుర్తించొచ్చు. వీటిని కల్చర్ చేసి ఏ రకం ఫంగస్ అనేది కూడా కనుక్కోవచ్చు. దాన్ని బట్టి యాంటి ఫంగల్ డ్రగ్ సెలెక్ట్ చేయవచ్చు.

కారణాలివి...

చెవిలో చీము కారే వాళ్లలో తేమ ఎక్కువగా ఉండడం వల్ల ఫంగస్ ఎక్కువగా వస్తుంది. నూనెల్లో ఫంగస్‌లు ఉంటాయి. గుబిలి కారడానికి చాలా మంది చెవిలో నూనె వేస్తుంటారు. నూనె బాగా కాచి, చల్లార్చి వేయకపోతే నూనె వేసిన నాలుగైదు రోజుల్లో ఓటో మైకోసిస్ వస్తుంది.

చెవి చుట్టుపక్కల ఎక్కడైనా ఫంగల్ ఇన్‌ఫెక్షన్ వుంటే అది చెవిలోకి వ్యాపించే అవకాశం ఉంటుంది. మామూలుగా వర్షాకాలంలో 'ఓటో మైకోసిస్' ఎక్కువగా వస్తుంటుంది. అంతకుముందు వర్షాకాలంలో ఓటో మైకోసిస్ వచ్చి తగ్గి వుంటే తడి చేరినపుడు ఆ ఫంగస్ తాలూకు స్పోర్స్ మళ్లీ పెరిగే అవకాశం ఉంది.

మధుమేహ వ్యాధి (సుగర్) ఉన్న వారిలో ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా వస్తాయి. ఎయిడ్స్ పేషెంట్లలో వ్యాధి నిరోధక శక్తి లోపించడం వల్ల ఫంగస్ వస్తుంది. కొన్ని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాలు ఫంగస్ రాకుండా నిరోధిస్తాయి. వ్యాధి నిరోధక శక్తి తగ్గినపుడు ఇవి కూడా తగ్గిపోయి ఫంగస్ రావడానికి దారితీస్తాయి. ఎక్కువగా యాంటీ బయాటిక్స్ గానీ, స్టెరాయిడ్స్ డ్రాప్స్‌గానీ వాడితే ఫంగస్ వచ్చే అవకాశాలు ఎక్కువ. వేసవి కాలంలో కంటే వర్షాకాలంలో ఫంగస్ ఎక్కువగా వస్తుంది.

వ్యాధి లక్షణాలు

ఓటో మైకోసిస్ చాలా సాధారణంగా వచ్చే వ్యాధి. దీన్ని చాలా సులభంగా గుర్తించవచ్చు. ఈ వ్యాధి సోకినప్పుడు చెవి దురదగా వుంటుంది. ఏదైనా పుల్ల పెట్టి గెలికితే దురదతో పాటు నొప్పి మొదలవుతుంది. నీరు గానీ, రక్తంగానీ, నల్లగా లేక తెల్లగా మెత్తగా ఉండే పదార్థాలు చెవిలో నుంచి వస్తాయి. తీస్తున్నకొద్దీ మళ్లీ తయారవుతూనే ఉంటాయి.

సమస్యలు

అశ్రద్ధ చేస్తే చెవి పొరకు రంధ్రం పడి చీము కారే ప్రమాదం ఉంటుంది. ఇయర్ బడ్స్ పెట్టడం వల్ల ఉపయోగం కంటే హాని ఎక్కువ జరిగే అవకాశం ఉంది. సొంత వైద్యంగా యాంటీ బయాటిక్ డ్రాప్స్ మెడికల్ షాపుల్లో తెచ్చుకుని కొందరు వాడుతుంటారు. దీని వల్ల వ్యాధి తగ్గకపోగా ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. యాంటీ ఫంగల్ డ్రాప్స్ వాడినా శుభ్రంగా పొడిగా చేయనిదే వ్యాధి నయం కాదు.

చికిత్స

చెవిని సక్షన్ క్లీనింగ్ ద్వారా పరిశుభ్రంగా, తేమలేకుండా పొడిగా చేయాలి. చికిత్సలో ఇది చాలా ముఖ్యం. సరిగా శుభ్రపరచకుండా యాంటీ ఫంగల్ డ్రాప్స్ వేస్తే ఉపయోగం వుండదు. సక్షన్ క్లీనింగ్‌ను రెండు రోజులకోసారి రెండు మూడు పర్యాయాలు చేయడం మంచిది. క్లీనింగ్ తర్వాత యాంటీ ఫంగల్ డ్రాప్స్ రోజుకు రెండు మూడుసార్లు వేయాలి. స్పిరిట్‌తో చెవిని శుభ్రపరచడం కూడా చాలా మంచిది. చికిత్స అయిన తర్వాత కూడా కొద్ది రోజుల పాటు చెవికి నీరు తగలకుండా పొడిగా వుంచాలి.

అవసరమైతే యాంటీ ఫంగల్ టాబ్లెట్స్ కూడా వాడొచ్చు. కానీ తరచూ వాడాల్సిన అవసరం లేదు. క్లీనింగ్ చేయడం, ఇయర్ డ్రాప్స్ వాడకం తోనే చాలా వరకూ వ్యాధి తగ్గిపోతుంది.

యాంటీ ఫంగల్ డ్రాప్స్‌తో పాటు యాంటీ బయాటిక్స్, యాంటీ ఎలర్జీ మందులు కూడా వాడాలి. చెవిలో నీళ్లు చేరకుండా పొడిగా వుంచుకోవాలి. చెవిలో నూనె వేసుకోకూడదు.

తేడాలు గుర్తించండే

ఇక్కడున్న రెండు బొమ్మలు చూడ్డానికి ఒకేలా ఉన్నాయి కదూ. కానీ రెండింటిలోనూ ఐదు తేడాలు ఉన్నాయి. అవేంటో చిటికెలో కనిపెట్టేయాలి.





పిల్లి కథ అంకెల్లో చెప్తారా!

ఫ్రెండ్స్... ఇక్కడున్న నాలుగు బొమ్మల్లో పిల్లి ఒక పనిని మొదలుపెట్టి పూర్తి చేసింది. ఆ పని ఏ వరుస క్రమంలో చేసిందో ఈ బాక్సుల్లో నెంబర్లను వేయాలి. ఓస్ ఇంతేనా అనుకుంటున్నారా! మరింకేం మొదలెట్టండి.

జవాబు : వరుసగా 4,1,3,2.

కనిపెడదాం!

పిల్లలూ ఇక్కడ ఇచ్చిన పజిల్లో ఏడు రోజులు దాగున్నాయర్రా... అవెక్కడున్నాయో వెతికి పట్టుకుని సున్నా చుట్టండి. అడ్డంగా, నిలువుగా, క్రాస్‌గా ఎలాగైనా ఉంటాయని మర్చిపోకండే.

wednesday
thursday
saturday
monday
friday
sunday
tuesday

V	S	U	N	D	A	Y	S	Q	T	P	C
C	H	A	E	F	G	E	E	U	G	M	D
R	M	E	M	I	Z	R	I	P	S	X	W
S	I	W	E	D	N	E	S	D	A	Y	V
P	E	V	F	J	F	J	D	W	T	Z	J
F	T	W	T	K	R	P	G	R	U	W	T
O	V	B	P	Y	I	V	K	Y	R	Z	U
A	N	C	W	X	D	D	P	M	D	K	E
T	M	O	N	D	A	Y	V	J	A	C	S
B	Y	K	P	Y	Y	Y	I	R	Y	G	D
I	U	I	U	E	D	P	V	Y	D	V	A
T	H	U	R	S	D	A	Y	O	E	C	Y

10 × 2 =
1 × 2 =
7 × 3 =
3 × 3 =
2 × 4 =
9 × 4 =
4 × 5 =
5 × 5 =
6 × 6 =
8 × 6 =

లెక్కలు చేసేద్దాం

హాయ్! మీకు ఎక్కాలు తెలుసు కదా... పైన కొన్ని గుణకారాలు ఇస్తున్నాం. వాటిని చకచకా చేసేసి జవాబులు చెప్పాలి.

జవాబు: 10×2=20, 1×2=2, 7×3=21, 3×3=9, 2×4=8, 9×4=36, 4×5=20, 5×5=25, 6×6=36, 8×6=48.

ఇల్లెవరిది?

నేస్తాలూ...ఇక్కడున్న మనుషుల్లో ఎవరు మంచు ఇంట్లో వుంటారో వారిని కనిపెట్టి సున్నా చుట్టండి.





దారి వెతుకుదాం

ఫ్రెండ్స్.. ఈ చిన్ని బాబుకు ఆకలేస్తోందట. కానీ బన్ దగ్గరికి వెళ్లటానికి దారి కనుక్కోలేకపోతున్నాడు. మనం సాయం చేద్దామా!

స్నో మాన్ చేద్దామా

బుజ్జాయిలూ! మీరు మంచు మనిషిని ఎప్పుడైనా చూశారా! చాలా అందంగా వుంటాడు కదూ! ఈరోజు అచ్చంగా మంచు మనిషిలా ఉండే బొమ్మను తయారు చేయటం నేర్చుకుందామా....

కావలసిన వస్తువులు : కోడి గుడ్డు పెంకు(లేదా గుండ్రంగా ఉండేవి 3 వస్తువులు), దూది, గమ్, ఎరుపు శాటిన్ రిబ్బన్, ఎరుపు రంగు పేపర్, నలుపు రంగు బొట్టుబిళ్లలు, కత్తెర, ఐస్ క్రీమ్ కప్.

చేసే విధానం :- కోడిగుడ్డుకు చిన్న రంధ్రంచేసి లోపలి సొన మొత్తం (ద్రవ పదార్థమంతా) తీసి శుభ్రం చేసుకోవాలి. లేదా 3 బంతులు వేర్వేరు సైజుల్లో ఉండేలా తీసుకోవాలి. వీటి చుట్టూ దూదిని గమ్ పెట్టి అతికించుకోవాలి. ఇప్పుడు వీటిని సైజుల వారీగా ముందుగా పెద్దది (అడుగు భాగంలో), దానిపైన కొద్దిగా చిన్నది(మధ్యలో), పైన అన్నింటికన్నా చిన్నది (తల) వరుసగా అతికించుకోవాలి. ఇవి పూర్తిగా ఆరిన తర్వాత కళ్లకు నలుపు బొట్టుబిళ్లలను అతికించాలి. ఎరుపు కాగితం తీసుకుని నోరు, ముక్కు ఆకారాల్లో కత్తిరించి పెట్టుకోవాలి. ఇప్పుడు బొమ్మ ఆకారం వచ్చింది కదా!

ఈ మంచు మనిషికి టోపీ కూడా తయారు చేద్దాం. టోపీ కోసం ఐస్ క్రీం కప్‌ను తీసుకుని దాని చుట్టూ ఎరుపు రంగు పేపర్‌ను అతికించుకోవాలి. ఆరిన తర్వాత దీనిని మంచు మనిషి తలపై బోర్లించి పెట్టండి. చూశారా! మంచు మనిషి రెడీ అయ్యాడు. ఈ మనిషి మెడకు ఎరుపు శాటిన్ రిబ్బన్ కట్టి చూడండి ఎంత అందంగా ఉంటాడో !



సీసాల్లో నీళ్లు గొంతు తడవని ఊళ్లు

ఎం. కోటేశ్వరరావు

అంతులేని సంపదలున్నాయి మనదేశంలో... కానీ రోజు కడుపు నిండదు కోట్లాది మందికి.... అన్నపూర్ణ మనరాష్ట్రం అయినా నిత్యం క్షామం మన చుట్టూ నీళ్లే కానీ తాగటానికి పనికిరావు నమ్మక తప్పదు ! ఎందుకంటే ధరా తలాన్ని 71శాతం నీరు ఆవరించింది. ఆనీటిలో 97శాతం తాగటానికి పనికిరాని ఉప్పు నీరే. మిగిలిన మూడుశాతంలో తాగేందుకు అనువైంది రెండున్నర శాతమే. అంటే నీటి ప్రాధాన్యత గురించి చెప్పనవసరం లేదు కదా? నేటి నుంచి ప్రపంచ నీటి వారం సందర్భంగా నీటి కబుర్లు తెలుసుకుందామా !

మన పురాణాల ప్రకారం పంచభూతాలపై ఎవరికీ గుత్త హక్కు లేదు. వాటిలో ఒకటి నీరు. గత శతాబ్దంలో చమురు కోసం యుద్ధాలుజరిగితే రానున్న రోజుల్లో నీటికోసం మారణహోమం జరగవచ్చని ప్రపంచబ్యాంకు మాజీ అధ్యక్షుడొకరు చెప్పటం అతిశయోక్తిగా అనిపించినా అందుకు ఆధారాలు లేకపోలేదు. ఇప్పటికీ చమురు కోసం యుద్ధాలు జరుగుతూనే ఉన్నాయి.

ఏ మహానుభావుడైనా నీటితో నడిచే మోటారు వాహనాలను కనిపెట్టాడా? ఇంక చెప్పేదేముంది సముద్రాలు, సరస్సుల ఆక్రమణలకు యుద్ధాలు మొదలు. పుట్టపర్తి సాయిబాబా నీళ్లబక్కెట్‌లో వేలు ముంచితే అది పెట్రోలుగా మారిందని ఆయన భక్తులు ప్రచారం చేశారు. అదే నిజమైతే అమెరికా పాలకులు అమాంతం బాబాను లేపుకుపోయి సప్తసముద్రాల్లో ముంచి తేల్చేవారే.

ఇదో పెద్ద బిజినెస్

సహజ సంపద అయిన చమురును కొన్ని కంపెనీలు తమ గుత్తసొమ్ముగా మార్చుకొని జనాన్ని ఎలా కొల్లగొడుతున్నాయో అవే కంపెనీలు నీటిని కూడా అదే మాదిరి సొమ్ము చేసుకోవాలని తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయి. "దేవుడిచ్చిన నీటిని కొనటమేమిష" అని ఎవరైనా అంటే చెల్లే రోజులు కావు. నిజానికి నాగరిక సమాజాలన్నీ సహజవనరులన్నింటినీ, ముఖ్యంగా నీటిని మానవుల ప్రాథమిక హక్కుగా, అందరి సొత్తుగా పరిగణించాయి. శుభ్రమైన నీటి హక్కు, సొత్తు ప్రపంచంలోని 110 కోట్లమందికి అందుబాటులో లేదని ఐక్యరాజ్య సమితి తెలిపింది. నీటి కాలుష్యం వల్ల వచ్చే జబ్బులకు ఏటా 22 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

ప్రపంచం అభివృద్ధి చెందిన మాట నిజం. కాని ఫలితాలు కొందరికైతే దుష్ఫలితాలు మాత్రం అందరికీ. అయితే ఆ కొందరు తమకున్న డబ్బుతో దుష్ఫలితాలకు దూరంగా ఉంటున్నారు. పారిశ్రామిక అభివృద్ధి మన మంచినీటిని కలుషితంగా మార్చివేసింది. పర్యావరణానికి ముప్పు తెస్తోంది. దాన్ని నివారించాల్సిన పెట్టుబడిదారులు మంచినీరు కావాలంటే మేం తయారు చేసే సీసా నీళ్లు తాగండి అంటున్నారు. అందుకు మన పాలకులు వంత పాడుతున్నారు.

క్రమంగా వదిలించుకోవడానికే...

ప్రపంచ మార్కెట్లను ఆక్రమించుకొనేందుకు రెండవ ప్రపంచ యుద్ధం





తరువాత సామ్రాజ్యవాదులు కొత్త ఎత్తుగడలు వేశారు. వాటి పర్యవసానమే బ్రెట్టన్ ఉడ్ కవలలు. అవేనండీ ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలు. వాటి సిద్ధాంతం ప్రకారం ప్రభుత్వాలనేవి సంక్షేమ చర్యలను క్రమంగా వదిలించుకోవాలి. అందుకవసరమైన నిధులు సమకూర్చేందుకు, పెట్టుబడులు పెట్టేందుకు ప్రవేటు కంపెనీలు ఉన్నాయి. ప్రభుత్వాలు చేయాల్సిందల్లా వాటికి అనుకూలమైన వాతావరణం కల్పించటమే.

గుక్కెడు నీళ్ల కోసం మైళ్ల నడక

మన కుటుంబాల్లో ఆడవారు లేకుండా క్షణం గడవదు. ఎందుకో తెలుసా.. వంట చేసి పెట్టటానికి కాదు. మైళ్లకొలదీ నడచి అయినా మంచినీటిని తెచ్చేది మహిళలే. ఈ స్థితి ఒక్క మన దేశంలోనే కాదు, ప్రపంచమంతటా ఉన్నదే. అందుకే మంచినీటి హక్కుకు, మహిళల అభ్యున్నతికీ అవినాభావ సంబంధం ఉంది. నిజానికి మంచినీటి హక్కంటే మహిళా హక్కుల్లో భాగమే. ఆ హక్కులకు ప్రపంచబ్యాంకు పాతరేస్తోంది. తాను ఇచ్చిన రుణాలను ఎలా ఉపయోగించుకోవాలో ఆదేశిస్తూనే వాటిని ఎలా తీర్చాలో కూడా నిర్దేశిస్తోంది. వాటిలో ఒకటి నీటిని 'అమ్మటం'. పట్టణాలైనా, పల్లెలైనా, పేదలైనా ధనికులైనా ప్రతివారు తాము పొందుతున్న సేవలకు వెల చెల్లించాలన్నది దాని ఆదేశం. అందుకు నీటివనరుల ప్రైవేటీకరణ మార్గంగా చెబుతోంది.

అన్ని దేశాలకూ ప్రపంచీకరణ బోధిస్తున్న అమెరికా తాను కూడా 30శాతం మున్సిపాలిటీలలో నీటిని ప్రైవేటీకరించింది. అంతకు ముందు ఏర్పాటు చేసిన నీటి వనరుల నిర్వహణను వదలివేసింది. పర్యవసానంగా 1.2 ట్రిలియన్ గాలన్స్ నీరు(ఒక ట్రిలియన్ లక్షకోట్లు) వృధా అవుతోందని అంచనా. అమెరికన్లందరికీ మంచినీరు అందించాలంటే 1019 నాటికి లక్షకోట్ల డాలర్లు అవసరం అని తేల్చారు. అమెరికన్లను మోసం చేసేందుకు ఐరోపా కంపెనీలు యునైటెడ్ వాటర్ వర్క్స్, యునైటెడ్ వాటర్ పేరుతో అమ్మకాలు సాగిస్తున్నాయి. వాటి రేట్లు చూస్తే వెల చెల్లించి తాగేందుకు ఎవరూ సిద్ధపడరు. పెద్దబాటిల్స్‌ను ఎలాగూ కొనలేరు కనుక చిన్న బాటిల్స్‌తో మార్కెటింగ్ చేస్తున్నారు. అమెరికా, ఇతర ధనిక దేశాలను గుడ్డిగా అనుకరించే మనదేశీయులు ఇక్కడ కూడా అలాంటి చిన్న సీసాల కోసం వెంపర్లాడుతున్నారు.

జనం సొమ్ము నీటి పాలు

నీటి సమస్యకు ప్రైవేటీకరణ పరిష్కారం కాదు. వనరులను పరిరక్షించుకోవటమే చేయాల్సింది. న్యూయార్క్ నగరానికి అవసరమైన నీటికోసం పదేళ్లలో 120 కోట్ల డాలర్లు ఖర్చు చేసి రెండువేల చదరపు మైళ్ల అడవిలో వాటర్‌షెడ్ పథకాలను అమలు జరిపితే సరిపోయేదానికి 600 కోట్ల డాలర్లు పెట్టి నీటిశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇలాంటి దుర్వినియోగాన్ని చూసిన తరువాత అమెరికాలోని అనేక నగరాల్లో జనం నీటి ప్రైవేటీకరణను వ్యతిరేకించటమేగాక పాతపడిన మున్సిపల్ పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. గత కొద్ది నెలలుగా బ్రిటన్‌లో మున్సిపల్ నీటి కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు సాగుతున్నాయి. సీసాల నీటికి వ్యతిరేకంగా అనేక మంది ముందుకు వస్తున్నారు. సీసా నీళ్లకు ప్రజల సొమ్ము ఖర్చు చేయవద్దని డిమాండ్ చేస్తున్నారు. దాంతో నీటి వ్యాపార కంపెనీలు ప్రపంచబ్యాంకు అప్పులను ఆయుధాలుగా చేసుకొని మనలాంటి వర్ధమానదేశాల నీటి వనరులను చేజిక్కించుకొనేందుకు పూనుకున్నాయి.

నీటిని సీసాల ద్వారా సరఫరా చేయటం ఎంత ఖర్చుతో కూడుకున్నదో, శుద్ధ దండగో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. మున్సిపల్ నల్లాల ద్వారా సరఫరా చేసిన వాటికి, సీసాల్లో సరఫరా చేసిన దానికి పెద్ద తేడా లేదని అనేక పరిశోధనల్లో వెల్లడైంది. సీసాల తయారీ, వాటి నిల్వ, రవాణా, ఇలా తడిసి మోపెడు అవుతోంది. మనకు నమ్మశక్యం కాదుగానీ అమెరికాలో ప్రతిఏటా సీసా నీళ్లను తయారు చేసేందుకు 17 మిలియన్ పీపాల చమురు అవసరం అవుతోందట. ఆ చమురుతో ఒక ఏడాది పాటు పదిలక్షల కార్లను నడపవచ్చు. ప్రపంచ



నీరు - నిజాలు

❖ అమెరికాలోని మరుగుదొడ్లలో వాడే నీటి పరిమాణం కెన్యాలోని జనం మొత్తం ఒకరోజు నీటి వాడకానికి సమానం.
❖ ఆఫ్రికాలో సగటున మామూలు రోజుల్లో ఒక మహిళ పదికిలోమీటర్లు నడిచి మంచినీళ్లు తెస్తోంది. అదే వేసవిలో రెట్టింపు దూరం ప్రయాణిస్తోంది.
❖ మలవిసర్జన తరువాత సబ్బుతో చేతులు శుభ్రం చేసుకుంటే డయేరియాను 35శాతం తగ్గించవచ్చు.మంచినీటితో దుస్తులను శుభ్రం చేసుకోవటం ద్వారా అంధత్వానికి దారితీసే ట్రకోమాను నిరోధించ వచ్చు.
❖ మిలీనియం లక్ష్యాల్లో భాగంగా పేద దేశాల్లో మంచినీటిని అందించటానికి ధనికదేశాల్లో సీసానీటిపై ఖర్చు చేస్తున్నదానిలో సగం అంటే వెయ్యికోట్ల డాలర్లు ఖర్చు చేస్తే 3800 లాభాలు వస్తాయి.
❖ ఇజ్రాయెల్ అరబ్బులకు చెందిన పాలస్తీనాలోని గాజా నది పశ్చిమగట్టు ప్రాంతాన్ని ఆక్రమించటానికి ఒక ప్రధాన కారణం నీటి వనరులను అదుపులో ఉంచుకొనేందుకే.
❖ అమెరికాలో సగటున రోజుకు ప్రతి వ్యక్తి ఆరువందల లీటర్ల నీటిని వినియోగిస్తుండగా కనీసంగా అవసరమైన నీరు 20 లీటర్లు మాత్రమే. ఆఫ్రికాలో కేవలం ఆరు లీటర్లు మాత్రమే వాడుతున్నారు. పేదరికం, అందుబాటులో లేని వనరుల కారణంగా
❖ నీటి వాడకంలో కూడా ఎంతటి అంతరం ఉందో చూడండి.
❖ మెసపుటేమియాలో(నేటి ఇరాక్) నీటి సమస్యపై తొలి శాంతి ఒప్పందం 4000 సంవత్సరాల క్రితం జరిగిందని చరిత్ర చెబుతోంది.



వ్యాపితంగా ఏటా 27లక్షల టన్నుల ప్లాస్టిక్‌ను నీటి సీసాల కోసం వాడుతున్నారు. దానిలో 90శాతం భూమిలోకి పోతున్నది. అది పర్యావరణానికి ఎంత చేటు చేస్తుందో తెలిసినదే.

ఎలాంటి అదనపు లాభం లేకుండా సీసాల నీరు తాగే వారు నల్లా నీటి కంటే 300 నుంచి 3000 రెట్లు అదనంగా చెల్లిస్తున్నారని వెల్లడైంది. కెనడాలోని టొరొంటో విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఆండ్రూ మియాల్ ఒక పరిశీలన చేసి కేవలం 16.93 డాలర్లకు దొరికే నీటిని సీసాల ద్వారా 5,029 డాలర్లకు ఎలా విక్రయిస్తున్నదీ సోదాహరణంగా వివరించారు.

ప్రపంచబ్యాంకు అప్పుకోసం దాని వత్తిడి మేరకు టాంజానియా ప్రభుత్వం రాజధాని దార్‌సలామ్ నీటి సరఫరాను ప్రైవేటీకరించి 2003లో బైవాటర్ అనే కంపెనీకి అప్పగించింది. ఇందుకోసం బ్రిటన్ ప్రభుత్వం పేరుతో పది మిలియన్ పౌండ్లను టాంజానియాకు దానంగా ఇచ్చింది. నీటి ప్రైవేటీకరణ వలన కలిగే లాభాల గురించి ప్రచారం చేసేందుకు నాలుగున్నర లక్షల పౌండ్లు ఖర్చు చేసింది. అయితే ఆ నీటి కంపెనీ తాను సరఫరా చేస్తున్న నీటికి ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేసింది. గోడదెబ్బ చెంపదెబ్బలాగా నీటి ధర పెరిగినా సరఫరా అయినా మెరుగుపడిందా అంటే అదీలేదు. దాంతో ప్రభుత్వం ఏకపక్షంగా ఒప్పందాన్ని రద్దు చేసి బైవాటర్ కంపెనీని దేశం బయటకు పంపింది. చివరికి ఈ వివాదం కోర్టుకు ఎక్కింది బైవాటర్ కంపెనీ టాంజానియా ప్రభుత్వానికి నష్టపరిహారం చెల్లించాలని తీర్పు వచ్చింది.

మహిళలు ముందు నిలిస్తేనే పరిష్కారం

బొలీవియాలో నలభై సంవత్సరాలకు గాను 1999 నీటి ప్రైవేటీకరణ కాంట్రాక్టు పొందిన బీచ్‌టెల్ కంపెనీ తొలి ఏడాదే 200శాతం ధరలు పెంచింది. అనేక కుటుంబాలకు వచ్చే ఆదాయంలో ఐదో వంతు మంచినీటికే వెచ్చించాల్సిన అగత్యం ఏర్పడింది. చివరికి ఈ సమస్య కొట్లాటలకు, ప్రభుత్వ అస్థిరత, చివరికి వామపక్ష శక్తులు అధికారానికి రావటంలో కీలక పాత్ర వహించింది. పేద దేశాల్లోని పేదలు కొన్ని చోట్ల ధనికులు చెల్లించేదానికి పదిరెట్లు అదనంగా మంచినీటి కోసం ఖర్చు చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే రాజకీయ సమీకరణలే మార్గమని, ముఖ్యంగా మహిళలు ముందుంటేనే ఫలితం ఉంటుందని అనేక దేశాల అనుభవం తేల్చింది.

❋





పనీర్ గ్రీన్ ఛోలె

కావలసిన పదార్థాలు

పచ్చి శనగలు- 2 కప్పులు, పనీర్ క్యూబ్స్-1 కప్పు, మిరియాల పొడి - 1 టీ స్పూన్, ఉల్లి చక్రాలు- 2 కప్పులు, అల్లం వెల్లుల్లి పేస్ట్- 2 టీ స్పూన్లు, ధనియాల పొడి- 1 టీ స్పూన్, జీరా పొడి- 1 టీ స్పూన్, పసుపు - 1 టీ స్పూన్, పచ్చిమిర్చి తరుగు- 1/4 కప్పు, నూనె-1/2 కప్పు,పెరుగు- 1 కప్పు, ఉప్పు - తగినంత

తయారు చేసే విధానం

పనీర్, మిరియాల పొడి, కొంచెం ఉప్పు, పసుపు, అల్లం వెల్లుల్లి పేస్ట్, పెరుగు కలిపి 10 నిమిషాలు ఉంచాలి. నూనె వేడి చేసి ఉల్లి చక్రాలను బంగారురంగు వచ్చేవరకు వేయించుకోవాలి. అదే నూనెలో శనగలను వేసి మూతపెట్టి ఉడికించాలి. బాగా మగ్గిన తరువాత పెరుగులో నానబెట్టి ఉంచిన పదార్థాలను, వేయించిన ఉల్లి చక్రాలను కలిపి, ధనియాల పొడి, జీరాపొడి, పచ్చిమిర్చి తరుగు వేసి ఉడికించాలి. తరువాత డిష్‌లోకి తీసుకోవాలి. మిగతా ఉల్లి చక్రాలను, కొత్తిమీర తరుగును వేసి అలంకరించి వేడిగా వడ్డించాలి.

మెంతికూర పప్పు

కావలసిన పదార్థాలు

మెంతి కూర- 4 చిన్న కట్టలు, కందిపప్పు- 100 గ్రాములు, పచ్చిమిర్చి- 3 పొడుగ్గా కోసినవి, చింతపండు- చిన్న ఉసిరికాయంత, కారం- 1/2 చెంచా, ఉప్పు- కావలసినంత, వెల్లుల్లి- 2 రెబ్బలు, నూనె- 25 గ్రాములు, పసుపు- చిటికెడు, కరివేపాకు- 1 రెమ్మ, ఆవాలు- 1 చెంచా, జీర- 1 చెంచా

తయారు చేసే విధానం

ముందుగా మెంతికూర నీళ్లల్లో కడిగి శుభ్రం చేసుకోవాలి. కూర వేళ్ళు లేకుండా నీటుగా కోసి వుంచుకోవాలి. కందిపప్పు ఉడికించాలి. ఉడుకుతున్న పప్పులో మెంతికూర చింతపండు కూడా వుంచి, దాంట్లో కోసి వుంచుకున్న పచ్చిమిరపకాయలు కూడా వేసి బాగా ఉడికించాలి. స్టవ్‌మీద బాండీ వుంచి నూనె పోసి బాగా కాగాక వెల్లుల్లి, తాలింపుగింజలు కరివేపాకు కూడా వేసి బాగా వేగనివ్వాలి. ఉడికించి వుంచుకున్న పప్పుకూర వేసి బాగా కలియబెట్టి దించేయాలి. మెంతికూర పప్పు రెడీ. ఇది అన్నంలోకే కాక, చపాతీలోకి, దోసెల్లోకి కూడా బాగుంటుంది.

బంగాళదుంపలతో రొయ్యల కూర

కావలసిన పదార్థాలు

బంగాళదుంపలు- అరకిలో, రొయ్యలు- పావుకిలో, చెక్కలు- రెండు, లవంగాలు- రెండు, పచ్చిమిర్చి-మూడు, కొబ్బరి ముక్క- ఒకటి, కొత్తిమీర- కొంచెం, ఉప్పు - రుచికి సరిపడా,అల్లం- చిన్న ముక్క కారం- ఒక స్పూన్, నూనె- 100 గ్రాములు, ఉల్లిపాయలు- రెండు, గసగసాలు- రెండు స్పూన్లు, ధనియాలు- రెండు స్పూన్లు

తయారు చేసే విధానం

బంగాళదుంపలను పైపొట్టు తీసి చిన్న చిన్న ముక్కలుగా కోసి ఉంచాలి. రొయ్యలను వలిచి శుభ్రం చేసుకోవాలి. ఉల్లిపాయలు, పచ్చిమిర్చిని ముక్కలుగా కోసుకోవాలి. కొబ్బరి ముద్దగా నూరి పెట్టుకోవాలి. ఒక బాణలిలో నూనె పోసి బాగా కాగనివ్వాలి. తరువాత రొయ్యలు, పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా వేయించాలి. తరువాత దుంపలు వేయాలి. అల్లంముక్కలు, ఉప్పు, కారం, వేసి నీళ్ళుపోయాలి. పచ్చి దుంపలు కాబట్టి మెత్తగా ఉడికాక మసాలా, కొబ్బరి, కొత్తిమీర వేసి గ్రేవీ ఉంచుకొని దింపేయాలి.

పొట్లకాయ పెరుగుపచ్చడి

కావలసిన పదార్థాలు

పొట్లకాయలు- 2 లేతవి, పెరుగు- 1 కప్పు తియ్యటిది, పచ్చిమిర్చి-6 సన్నగా తరిగినవి, పసుపు- చిటికెడు, ఉప్పు- తగినంత, నూనె- 25 గ్రాములు, ఆవాలు- 1/2 చెంచా, కరివేపాకు, కొత్తిమీర- తగినంత ఉల్లిపాయ- 1 (చిన్న చిన్న ముక్కలుగా తరుక్కోవాలి).

తయారు చేసే విధానం

పొట్లకాయ సన్నగా గుండ్రంగా తరుక్కోవాలి. స్టౌవ్ మీద బాండీ వుంచి అందులో నూనె పోయాలి. నూనె కాగిన తర్వాత పచ్చిమిర్చి ముక్కలు వేసి కొంచెం వేగాక తీసి ఒక గిన్నెలో వేసుకోవాలి. మిగిలిన నూనెలో ఆవాలు, పసుపు, కరివేపాకు, పొట్లకాయ ముక్కలు వేసి ముక్క మెత్తబడే వరకూ వేగనియ్యాలి. ఉప్పువేసి మరి కొంచెం సేపు వేగనివ్వండి. వేయించిన మిర్చి ముక్కలకు, తరిగి వుంచుకున్న ఉల్లిపాయ ముక్కలు, పెరుగు కలపండి. ఇప్పుడు వేడి మీద వున్న బాండీలోకి పెరుగు, మిర్చి, ఉల్లిపాయ ముక్కలు వున్న మిశ్రమాన్ని కలిపి వెంటనే బాండీ స్టవ్ మీద నుంచి దించాలి. పెరుగు పచ్చడి ఒక గిన్నెలోకి తీసుకొని బాగా కలియబెట్టండి. పొట్లకాయ పెరుగుపచ్చడి రెడీ.



కథ

కోటిపల్లి తారక రామారావు

రాములమ్మకి అంతా అయోమయంగా అనిపించింది. ఆల్లెవరో... కట్టలు కట్టలుగా డబ్బులు నాయుడుకి ఎందుకిస్తున్నారో అర్థంకాలేదు. అదే అడిగింది నాగేశుని. "అదేనప్పా... కాలనీలో కొత్తగా కూరల దుకాణం పెట్టారు కదా ఆళ్లు. కూరలన్నీ టోకున కొనుక్కుంటామని చెప్పి వచ్చినారంట. బేరం బాగుందని నాయుడు ఒప్పకున్నాడు. మనల్ని కాదంటున్నాడు" బాధగా అన్నాడు వాడు.

వ్యాపారంలో నష్టం వస్తున్నప్పటికీ ... రెండు రోజులయ్యేసరికి దుకాణంలో కంటే తనదగ్గరే తాజావి. తక్కువ ధరలో దొరుకుతాయని జనం తెలుసుకుంటారన్న ఆశతో ఉన్న రాములమ్మకి ఈ వార్త శరాఘాతంలా తగలడంతో ఏం చేయాలో పాలుబోక అలానే నిల్చుండిపోయింది.



కూరగాయలకొట్టు

చీకటి... తారు రోడ్డులా నల్లగా, చిక్కగా పరుచుకుంది. ఎన్నడూ కలవని నింగీ నేలను ఒక్కటిగా కలిపేస్తూ...! ఎక్కడ్నుంచో ఉన్నట్టుండి నక్కల అరుపులు, కీచురాళ్ల రొద. ఈ వాతావరణానికి భయపడినట్టు గాలి కూడా స్థంభించిపోయింది. కూరగాయల బండిని తోసుకుంటూ వస్తున్న ఆమె ఆ చీకట్లో దారి కనిపించకపోయినా గుడ్డిగా ముందుకు సాగిపోతోంది. వెనుకగా ఎవరో వస్తున్న శబ్దం. తిరిగి చూడాలంటే భయం వేసింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా బండి ఆగిపోయింది. 'ఏమైందా?' అనుకుంటుండగా కీచుగా అరుస్తూ ఓ గుడ్లగూబ తల పైనుంచి వెళ్లడంతో ఉలిక్కిపడి, భయంతో పరుగు లంకించుకుంది. ఆ చీకట్లో దారి తెన్నూ తెలియకుండా పరుగుతీస్తూ ఎదురుగా ఉన్న చెట్టుని ఢీ కొట్టి దబ్బున కిందపడింది. చుట్టూ కొన్ని వేల అడుగుల చప్పుడు. భయం భయంగా చూసింది.

ఆశ్చర్యం! బండి మీదున్న కూరగాయలన్నీ నడుచుకుంటూ వచ్చి, ఆమె చుట్టూ చేరి ఆకలిగా చూస్తున్నాయి. అంతా అయోమయంగా అనిపించి మెల్లగా పైకి లేచేంతలో... ఆ కూరగాయలన్నీ ఒకదానికొకటి అతుక్కుపోసాగాయి. అవాక్కయి చూస్తున్న ఆమె ముందే అవన్నీ ఓ మనిషి ఆకారంలో ఉన్న మృగంలా రూపుదాల్చాయి. ఆమె గుండె వేగంగా కొట్టుకోసాగింది. ఒళ్లంతా ఒకటే చమటలు. దాహంతో గొంతు ఎండిపోయింది. నిస్సత్తువగా కూలబడి, భయంతో గజగజా వణుకుతున్న ఆమెను చూసి ఆమృగం... వికటాట్టహాసం చేస్తూ, ఆమె రక్తాన్ని తాగటానికన్నట్టుగా ముందుకు కదిలి తన చేతులతో ఆమెను చుట్టేసింది.

ఉలిక్కిపడి లేచి కూర్చుంది రాములమ్మ. ఒళ్లంతా చమటలు, గుండెంతా ఒకటే దడ. భయంగా చుట్టూ చూసింది. మిణుకు మిణుకుమంటూ ఏ క్షణంలోనైనా ఆగిపోవచ్చన్నట్టున్న లాంతరు వెలుగులో, ఒక పక్కగా ఆదమరిచి నిద్రపోతున్న కూతురు కనపడేసరికి ఆమె మనసు కొంచెం కుదుటపడింది. "ఛీ... ఎదవ కల" అంటూ లేచి లాంతరు ఒత్తి కొంచెం పెంచి పక్కనే ఉన్న కుండలోని నీళ్లు తాగింది. గుండెదడ కొద్దిగా తగ్గినట్టనిపించింది. వచ్చి నులక మంచం మీద చేరబడి కళ్లు మూసుకుంటూ "రేపు తెల్లారగట్ల లేచి, నాయుడు బాబుకి పాత బాకీ కట్టేసి... మళ్లా కూరగాయలు తీసుకోవాల" అనుకుంటూ నిద్రకు ఉపక్రమించింది.

ముగ్గురు పిల్లల్ని, మూడొందల రూపాయల బండిని ... వదిలేసి మూడుపదుల వయసు దాటగానే అర్థాంతరంగా ఈ లోకం వదిలేశాడు రాములమ్మ భర్త. అప్పట్నుంచి బండిపై కూరగాయలమ్ముకుంటూ బతుకు బండిని మెల్లగా నెట్టుకుంటూ వస్తోందామె ఒంటరిగా. ఉదయాన్నే లేచి పొరుగూరెళ్లి కూరగాయల నాయుడు దగ్గర కూరలు కొని, పక్కూరు కాలనీలో ఇంటింటికీ తిరిగి అమ్ముకునే రాములమ్మ ఈ వ్యాపారంలో పెద్దగా మిగుల్చుకున్నదేమీ లేకపోయినా, తినటానికి లోటు లేకుండా పిల్లల్ని పెంచి పెద్ద చేసి, ఇద్దరాడపిల్లల పెళ్లిళ్లు చేసింది. ఇదిగో ఒక్క చిన్న కూతురికి పెళ్లి చేసేస్తే ఆమె బాధ్యతలు తీరిపోయినట్టే. కాకపోతే, ఇప్పుడా ఆలోచనే భయం గొలుపుతోందామెకు.

కాలనీలో ఎవరో కొత్తగా కాయగూరల దుకాణం పెట్టడంతో తాజావి, శుభ్రమైనవి అక్కడ దొరుకుతాయని చాలా మంది జనం కూరగాయలకోసం అక్కడికే వెళుతున్నారు. దాంతో రాములమ్మ వ్యాపారం సరిగా సాగటంలేదు. ఓ రోజు వీధులెమ్మట కూరలమ్ముతూ వెళ్తున్నప్పుడు చూసింది రాములమ్మ ఆ దుకాణాన్ని. అంతవరకూ కూరగాయల దుకాణం అంటే మామూలుగా ఊహించుకున్న ఆమె... మిలమిలా మెరిసిపోతున్న అద్దాలు, యూనిఫాం వేసుకుని చలాకీగా అటూ ఇటూ తిరుగుతున్న ఉద్యోగులను.... ఇంద్రభవనం లాంటి బిల్డింగ్‌ను.. ద్వారపాలకుడిలాంటి గార్డును... చూసి ఆశ్చర్యపోయింది.

అయినా అనుమానం తీరక పక్కనే ఉన్న కిళ్లీకొట్టాయనతో "బాబూ.. అది కూరగాయల దుకాణమేనా?" అని అడిగింది.

వాడు ఆమె వైపు ఎగాదిగా చూసి "అవును? ఎందుకొచ్చిందా అనుమానం?" అన్నాడు.

"కాదు బాబూ... కూరలమ్మటానికి అంత హంగు, ఆర్భాటమెందుకా అని" కొద్దిగా సిగ్గుపడుతూ అంది.

వాడు నవ్వి "ఇక్కడ్నుంచేటి చూసినావు. లోనకెల్తే తెలుస్తాది. లోనంతా... ఏసీలు, కంప్యూటర్లు, లైట్లు... అబ్బో చానా ఉన్నాయి" నేను లోపలికెళ్లి చూశాను సుమా..! అన్న గర్వం వాడి మాటల్లో కనపడింది. కానీ, ఆమె అడిగిన ప్రశ్నకు సమాధానం కనపడలేదు. ఆమె... చిన్నగా నిట్టూర్చి అక్కడ్నుంచి వచ్చేసింది.

ఇంతకు ముందయితే ఉదయాన్నే కూరగాయలు తీసుకుని తర్వాత రోజు ఉదయాన్నే డబ్బులిచ్చేది రాములమ్మ. కానీ ఇప్పుడు బేరం సరిగా అవక తీసుకెళ్లిన కూరగాయలు చాలా మటుకు మిగిలిపోతున్నాయి. తరువాతి రోజుకు చెడిపోతున్నాయి కూడా. లాభం మాట అటుంచితే నష్టం రాకుంటే చాలన్నట్టున్న స్థితిలో, కూరల నాయుడికి ఇదివరలా టైముకి డబ్బులు కూడా సరిగా కట్టలేకపోతోందామె. అయినా నాయుడు ఏనాడూ ఒక్క మాట కూడా అనకపోవటంతో 'అంతా ఆయన మంచితనం' అని సమాధానపడింది. కానీ, రోజురోజుకు తగ్గిపోతున్న వ్యాపారం చూసి భయం మొదలయ్యింది.

ఈ సంవత్సరం కూతురు పెళ్లి చేయాలని నిశ్చయించుకున్న ఆమెకు, పెళ్లి సంగతి పక్కన పెడితే... తెల్లారి లేస్తే ఎలా బతకాలన్న ఆలోచన కుదురుగా ఉండనీయటంలేదు. భర్త అర్థాంతరంగా చనిపోయినప్పుడు కూడా ముగ్గురాడపిల్లల్తో ఎలా బతకటం? అని ఎప్పుడూ భయపడని రాములమ్మకి మొదటిసారిగా భయం కలిగింది. 'రేపెలా' అన్న ఆలోచనల్తో నిద్ర పట్టకపోవడంతో ఎప్పుడో తెల్లవారుఝామున నిద్రలోకి జారుకుంది.

* * *

తెల్లారిలేచి పనులన్నీ ముగించుకుని రాత్రి మిగిలిన చద్దన్నం కొద్దిగా తిని, కూతురికి "జాగ్రత్త! ఇంటికాడే ఉండు" అని చెప్పి బండి తీసుకుని నాయుడు పొలం దగ్గరకు బయలుదేరింది.

అక్కడకు వెళ్లేసరికి చాలా మంది తన లాంటివాళ్లు బళ్లు పక్కన పెట్టి గుంపుగా మాట్లాడుకోవడం చూసి, ఆమె మనసు కీడు శంకించింది. వాళ్ల ముఖాల్లో కొట్టొచ్చినట్టు కనపడుతున్న విచారాన్ని చూసి ఆమె భయపడింది. నాయుడికేమైనా జరగకూడనిది జరిగిందేమోనని. అంతలో గుంపులోంచి బయటకు వస్తున్న నాగేశు కనపడటంతో

"ఏంటన్నా, ఏటయినాది?" ఆత్రుతగా అడిగింది.

నాగేశు దిగులుగా చూసి "నాయుడింక మనకు కూరలమ్మడంట" అన్నాడు.

"ఏం? మనమేటి చేసినాము? లేటయినా.. డబ్బులు కరెక్టుగా ఇస్తన్నాం గదా" అంది జీరబోయిన గొంతుతో

"ఆ, అలాగ్గూడా అడిగినాము. అయినా... ఒక్కసారిగా ఆళ్లిచ్చే కట్టలు కట్టల డబ్బు కళ్లముందర కనబడుతుంటే మనమెప్పుడో ఇచ్చే ఈ సిల్లరేటి కనబడతాది" అన్నాడు వాడు నిరాశగా.

రాములమ్మకి అంతా అయోమయంగా అనిపించింది. ఆళ్లెవరో... కట్టలు కట్టలుగా డబ్బులు నాయుడుకి ఎందుకిస్తున్నారో అర్థంకాలేదు. అదే అడిగింది నాగేశుని. "ఆదేనప్పా... కాలనీలో కొత్తగా కూరల దుకాణం పెట్టారు కదా ఆళ్లు. కూరలన్నీ టోకున కొనుక్కుంటామని చెప్పి వచ్చినారంట. బేరం బాగుందని నాయుడు ఒప్పుకున్నాడు. మనల్ని కాదంటున్నాడు" బాధగా అన్నాడు వాడు.

. వ్యాపారంలో నష్టం వస్తున్నప్పటికీ ... రెండు రోజులయ్యేసరికి దుకాణంలో కంటే తనదగ్గరే తాజావి, తక్కువ ధరలో దొరుకుతాయని జనం తెలుసుకుంటారన్న ఆశతో ఉన్న రాములమ్మకి ఈ వార్త శరాఘాతంలా తగలడంతో ఏం చేయాలో పాలుబోక అలానే నిల్చుండిపోయింది.

ఇంతలో నాయుడు బయటకు వచ్చి పక్కనే ఉన్న తన స్కూటర్ దగ్గరకు వెళ్లబోవటం చూసి అంతా ఆయన చుట్టూ గుమికూడారు. అందరి మనసుల్లో ఉన్న ప్రశ్నే అన్నట్టుగా

"నాయుడూ... ఇన్నేళ్లుగా నిన్నే నమ్ముకున్నాం. మేం ఏం తప్పు జేసినాం? రెండు రోజులు ఆలశ్యమైనా నీడబ్బులు నీకు ఇస్తన్నాం కదా. మరి నువ్వే ఇలాగ జేస్తే మేం ఎలాగ బతకాలి.... చెప్పు?" దుఃఖంతో గొంతు పూడుకుపోతుండగా... ఆశగా అడిగాడు నాగేశు.

నాయుడు జేబులోంచి సిగరెట్ తీసి ముట్టించుకుని, గట్టిగా దుమ్ములాగి అందరి వైపు చూస్తూ "సూండంట్రా... మీరు డబ్బులివ్వడంలేదనో.. తక్కువిస్తున్నారనో కాదు, ఆళ్లు సరుకంతా ఓల్‌సేల్‌గా కొంటారు. డబ్బులుకూడా మీలాగ అప్పుడు పది, అప్పుడు ఇరవై అని కాకుండా ఒకేసారి ఇస్తారు. మరి నాకేది సుఖమో మీరే చెప్పండి?" అని, గుమస్తాని పిలిచి ఎవరెవరి దగ్గర ఎంత డబ్బు రావాలో వసూలు చేయమని చెప్పి వెళ్లిపోయాడు.

గుమస్తాకి బాకీ డబ్బులిచ్చేసి, నాగేశుతో పాటు మరబొమ్మలా ముందుకు కదిలింది రాములమ్మ. "ఇకనుండి ఏపని చేయాలో, ఎలా బతకాలో ఆలోచించాలంటే భయమేస్తందప్పా..." అన్నాడు నాగేశు నీరసంగా. రాములమ్మ ఏం మాట్లాడలేదు. పెళ్లికెదిగిన చిన్నకూతురు, కడుపుతో ఉన్న రెండో కూతురు గుర్తొచ్చారు. కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

"తలంతా ఒకటే నొప్పి... రెండు టీ చుక్కలు తాగుదాం రా..యప్పా" అంటూ పిలిచిన నాగేశుతో పాటు వెళ్లి పక్కనున్న చిన్న టీ కొట్టు ముందరి బల్లమీద కూర్చుంది రాములమ్మ.



"ఒకటా... రెండా. ఎన్నని చెప్పగలం? పెద్ద పెద్ద వ్యాపారాలు! అంతెందుకు మన కాలనీలో కొత్తగా పెట్టారు చూడు 'వెజ్-ఫ్రెష్' అని కూరగాయల దుకాణం, అదీ ఈయనదే... అలాంటివి దేశం మొత్తం మీద చాలా ఉన్నాయి. అయినా అంత డబ్బున్నప్పటికీ ఎంత ధర్మాత్ముడనీ! ఇదిగో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి భక్తుల కోసం సత్రాలు కట్టించాడు. చూడూ అది గొప్పతనమంటే" పెద్దాయన తన్మయత్వంగా అన్నాడు.
అంతా వింటున్న రాములమ్మ లేచి ఆయన దగ్గరకు వెళ్లి "బాబూ... నాకోపాలి చూపించవూ ఆయన ఫోటో" అని అడిగింది. ఆ పెద్దాయన ఆమె వైపు ఆశ్చర్యంగా చూసి పేపర్ అందించాడు.

టీ కొట్టు కుర్రాడిచ్చిన టీ తాగసాగింది. పక్కనే నిల్చొని పేపర్ చదువుతున్న ఓ పెద్దాయన టీ కొట్టు వాడితో అంటున్నాడు. "ఈయనేరా... ప్రపంచం మొత్తం మీద డబ్బున్నోడు" పేపర్‌లోని ఫోటోని టీ కొట్టువాడికి చూపిస్తూ అన్నాడు. "అబ్బా...! ఏంపని చేత్తాడండి, ఏ ఊరోడు?" ఆసక్తిగా అడిగాడు వాడు. "ఏ ఊరేంట్రా నీ మొహం? మన దేశపోడే. పెద్ద బిజినెస్ మ్యాన్" అన్నాడా పెద్దాయన. "బిజినెస్సంటే... ఏం బిజినెస్సండి?" అన్నాడు వాడు ఇంకా అనుమానం తీరలేదన్నట్టుగా.

"ఒకటా... రెండా. ఎన్నని చెప్పగలం? పెద్ద పెద్ద వ్యాపారాలు! అంతెందుకు మన కాలనీలో కొత్తగా పెట్టారు చూడు 'వెజ్-ఫ్రెష్' అని కూరగాయల దుకాణం, అదీ ఈయనదే... అలాంటివి దేశం మొత్తం మీద చాలా ఉన్నాయి. అయినా అంత డబ్బున్నప్పటికీ ఎంత ధర్మాత్ముడనీ! ఇదిగో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి భక్తుల కోసం సత్రాలు కట్టించాడు. చూడూ అది గొప్పతనమంటే" పెద్దాయన తన్మయత్వంగా అన్నాడు.

అంతా వింటున్న రాములమ్మ లేచి ఆయన దగ్గరకు వెళ్లి "బాబూ... నాకోపాలి చూపించవూ ఆయన ఫోటో" అని అడిగింది. ఆ పెద్దాయన ఆమె వైపు ఆశ్చర్యంగా చూసి పేపర్ అందించాడు.

రాములమ్మ ఆ ఫోటో కేసి చూసింది. వెంటనే ఉలిక్కిపడి తేరుకుని "ఏం బాబూ... కోట్లు కోట్లు సంపాదించినాడన్నావ్‌గదా... అవి సాలవనా.. మాలాంటోళ్ల యాపారాల మీద పడ్డాడు? అయినా పెద్ద పెద్ద యాపారాలు జేసేటోళ్లు కదా, మాలాంటి చిన్న చిన్న యాపారాల మీద పడి, మా రక్తం తాగటానికి ఈళ్లకి మనసెలా వస్తందయ్యా? మాలాంటోళ్ల కడుపు కొట్టి సంపాయించిన డబ్బుల్తో నాలుగు కార్లు కొంటాడు. లేకపోతే నాలుగిళ్లు కొంటాడు. కానీ మేమో? ఆ వచ్చిన డబ్బుల్తో నాలుగు మెతుకులు తింటాం. నాలుగు రోజులు పస్తుండకుండా బతుకుతాం. అయినా కూరలమ్ముకుని బతికే మామీద కౄరమృగాల్లా పడి మాకు బతుకు లేకుండా జేస్తన్నారు. కొన్ని వందల మందికి భుక్తి లేకుండా చేసి భక్తులకు సత్రాలు కట్టిస్తే ధర్మాత్ములైపోతారా బాబూ?" అంటూ చేతిలో ఉన్న పేపర్‌ని ముక్కలు ముక్కలుగా చింపేసి గాల్లోకి విసిరి కొట్టి అక్కణ్నుంచి వెళ్లిపోయింది రాములమ్మ.

ఆ పెద్దాయన, టీకొట్టు కుర్రాడు ఆశ్చర్యంగా చూస్తూ నిల్చుండి పోయారు. వాళ్లకేం తెలుసు? రాత్రి కల్లోకొచ్చి తనని భయపెట్టిన మృగం పోలికలు ఆ ఫోటోలో రాములమ్మకి కనిపించాయని...!

✻

'జానీ'
ఎవరో చెప్పుకోండి చూద్దాం...

డా॥ జె.పి. వైద్య



ఆ విసురు దెబ్బకు చిన్నా చితకా ప్రేక్షకులు కూడా లేచి పరుగు పరుగున 'అన్నా... అన్నా... ఏం యాక్షన్ చేసినవ్.... అబ్బబ్బా...! అంటూ కోటు జేబులో బలవంతంగా దూరిపోయి కూర్చున్నారు. -'జానీ!!' డైలాగ్ రాజ్‌కుమార్ 'ట్రంప్‌కార్డు'! ఆ తర్వాత అవసరం ఉన్నా లేకున్నా ఆయనకు 'జానీ‹‹! డైలాగ్ అందించబడింది. రసిక మిత్రులారా! ఇక్కడ ఓ విషయం జ్ఞాపకం ఉంచుకోండి! హిందీ సినిమాల్లో అసలు సిసలు డ్యాన్సింగ్- పుష్పింగ్ -స్టైలిష్ -రఫ్ అండ్ టఫ్ జంపింగ్ స్టార్ షమ్మీకపూర్! ఆయన్ను కాపీ కొట్టేవారు. బస్తాల కొద్దీ వచ్చారు. చిరుగుల్లోంచి జారి పడ్డట్టు మాయమై పోయారు. అడపా దడపా ఒకరో ఇద్దరో కాసేపు నిలదొక్కుకున్నా మరో 'డ్యాషింగ్' షమ్మీ కపూర్ రానేలేదు.

"కుల భూషణ్ పండిత్'ను మించిన నటుడు హిందీ సినిమాలో రాలేదు... రాబోడు..." అని ఎవ్వరైనా బల్ల గుద్ది మరీ వాయిస్తే హిందీ సినీ అభిమానులు ముందు వెర్రి మొహాలేస్తారు. ఆ తర్వాత అదే బల్ల మీద 'డైలాగేసిన వాడిని' బల్ల విరిగేలా వాయిస్తారు.

ఇది ముమ్మాటికీ నిజం!

ఎందుకంటే 'కుల్ భూషణ్ పండిత్' పేరుతో 'న భూతో న భవిష్యత్'లో నటించిన వారెవరూ లేరు. 1940 ప్రాంతంలో ముంబాయిలో సబ్ ఇన్స్పెక్టర్‌గా ఉన్న 'కుల్ భూషణ్ పండిత్' మహా తిక్క పండితుడు. మరో భాషలో 'పర్వర్టెడ్ ఇంటలెక్చువల్... అండ్ ... అనూజువల్ జీనియస్'. ఆ మహానుభావుడు హిందీ సినీ దునియాలోకి రాకుండా ఉంటే ఏ రాష్ట్రానికో పోలీస్ ప్రముఖుడై 'మహా తిక్కలోడు భాయ్ సాబ్! ఎప్పుడు తుపాకి గురి చూస్తడో... ఎప్పుడ్డు ఫిరంగి పేలుస్తడో భరోసా లేదు తమ్మీ' అని పోలీసువాళ్ళు కూడా హైరానా పడిపోయి ఉండేవారు కాబోలు!

హిందీ చిత్రసీమను తన 'అసర్ దార్' గొంతుతో' లా జవాబ్' డైలాగ్ డెలివరీతో 'ఖూబ్‌సూరత్' అద్భుతమైన నటనా కౌశల్యంతో ఏకఛత్రాధిపత్యంగా ఏలి - లక్షల కోట్ల సినీ రసికులను అక్షరాల బానిసలుగా చేసుకున్న మహా తిక్కల నటుడు 'రాజ్‌కుమార్'!

హమ్మయ్య!

ఇప్పుడు అర్థమైందా ప్రియ మిత్రులారా!

'రాజ్‌కుమార్' అసలు సిసలు నామధేయం 'కుల్‌భూషణ్ పండిత్'. అతడి చేతలూ, మాటలూ, చేష్టలూ, వేషాలూ... కొందరు 'క్యాబాత్‌హై' అంటారు... మరి కొందరు 'అద్వితీయం... మార్వలస్... వండర్‌ఫుల్' అంటారు. అయితే మరి కొందరు జాగ్రత్తగా అటూ ఇటూ పరికించి చూసి 'ఎవరికీ చెప్పకు.. తమ్మీ! గాయన పిచ్చోడు భై! లేకుంటే జర్ర సుకూన్‌గ ఆలోచించు బిడ్డా! గా జల్తారు చమ్కీల అంగీలేందీ! మెడల గా చమక్-ధమక్ పూసల పేర్లేందీ? పాగల్ గాడు భై సాబ్! నన్ను నమ్ము తమ్మీ! సేన్మల మంది అని గట్ల పెద్ద పెద్ద కండ్లు చేసి చూడకు- గానీ దునియాల ఓడన్న బనీను, షర్టూ లేందీ చమ్కీలటై కట్కోని, అంతకన్నా మెర్సేటి చెమ్కిల కోటు తొడుక్కొని పబ్లిగ్గా, పార్టీలల్లో తిర్గిండా భైసాబ్! గాయన ఫుల్ పిసోడు! పాగల్‌గాడు! లేకుంటే అమితాబ్బచ్చనూ, మనోజ్‌కుమార్, రాజేంద్రకుమారంతటోళ్ళు మొక్కిండ్రు... ఫాలో చేస్తున్రు.

పూర్తి సిన్మా దునియా సలాం చేస్తది. గసుంటి పెద్దాయన 'దిలీప్ కుమార్'ను పట్కోని...' జానీ‹‹‹ నువ్వెవరూ జానీ‹! కొత్త గొచ్చినవా సేన్మలల్ల?' అని అడుగుతడా భై ? పూరాకా పూరా సొపైసే పిసోడు కాడా? నూ చెప్పు?" అని హైరానా పడ్డవాళ్ళూ లేకపోలేదు.

రాజ్‌కుమార్ తత్వమే అంత!

అక్టోబర్ 8-1926లో బెలూచిస్తాన్‌లో జన్మించిన రాజ్‌కుమార్ ఏ పని చేసినా - ఆ స్టైలే వేరు!

1952లో 'రంగిలీ' చేసినప్పుడు అస్సలు గుర్తింపు లేదు.

ఆస్కార్‌కు నామినేట్ చేయబడ్డ 'మదర్ ఇండియా' (1957) దర్శకుడు మెహబూబ్ ఖాన్ కలల పంట. అందులో రైతునారిగా వేసింది నర్గిస్. ఏ 'నటి' అయినా కోరుకునే జీవితకాలం రోల్ అది. ప్రపంచ వ్యాప్తంగా నర్గిస్‌కు ఎనలేని పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టిన అరుదైన పాత్ర అది. ఆమె భర్త 'షామూ' గా నటించిన రాజ్‌కుమార్ పేరూ ఆ ఫళాన వ్యాపించి పోయింది.

ఉజాలా (59), పైగామ్ (59) వరకు అంతో ఇంతో గుర్తింపు వచ్చింది.

1960లో వచ్చిన 'దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయీ' పూర్తిగా సంగీతం, భావావేశాలూ నిండిన 'మీనాకుమారి మయమైన' చిత్రం.

టైటిల్ గీతంతో పాటు 'అజీబ్ దాస్తాహై ఏ -కహా షురూ -కహా‹ ఖతమ్' 'పీషా-యే-దిల్ ఇత్నా నా ఉఛాలో'- 'మెరా దిల్ అబ్ తేరా ఓ సాజనా'- 'ఇత్నీ బడీ మెహెఫిల్' లాంటి అరుదైన, అందమైన సదాబహార్ గీతాల రమ్య మణిహారం అది. సంగీతకారులు 'శంకర్ జైకిషన్‌లకూ పాటల రచయితలైన శైలేంద్ర, హస్రత్ జయ్‌పురీకి ఎనలేని పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టింది

ఆ చిత్రం.

అందులో 'నాదిరా' భర్తగా -మీనాకుమారిని ప్రాణం కన్నా మిక్కుటంగా ఆరాధించే డాక్టరు పాత్రలో 'రాజ్ కుమార్' జీవించాడు.

అలాంటి మరో అరుదైన గొప్ప పాత్ర 'దిల్ ఏక్ మందిర్'లోది!

ఆ తర్వాత జిందగీ (64), దూజ్ కా చాంద్ (64), రిస్తే నాతే(65), ఊంచే లోగ్ (65), కాజల్... వచ్చాయి. అన్నింటిలోనూ ఎంతటి బలీయమైన నటీనటులు చుట్టుముట్టుకొని ఉన్నా సునాయసంగా తన ప్రత్యేకతను నిలుపుకుంటూ నటించి 'ఆహా!' అనేలా ఉన్న తరుణంలో బి. ఆర్. చోప్రా గారి 'వక్త్' (1965)లో అసలు సిసలు (జాదూ, జరిగింది...' 'జానీcc!' అరుదెంచాడు.

బి.ఆర్ చోప్రా అద్వితీయుడైన దర్శక-నిర్మాత!

'వక్త్' - ఆ నాలుగు దశాబ్దాలు దాటినా నేటికీ ఒక ఎవర్ గ్రీన్ 'అద్భుతం' జీవితాలను శాసించేది సమయం... సమయాన్ని మించినదేదీ లేదు...

సమయం తల్చుకుంటేనే గూట్లో దీపం...! నోట్లో ముద్ద...!

బల్‌రాజ్ సాహనీ, నిరూపారాయ్, సునీల్ దత్, సాధనా, శశికపూర్, షర్మీలాటాగోర్ లాంటి వాళ్లల్లో మదన్ పురీ -రెహమాన్ లాంటి వారు చేరి జతకూడిన సినిమా అది. పైగా 'రవి' సంగీతం!

అంతటి గొడవలోనూ- 'జానీcc! ఏ బచ్చేంకే ఖేల్‌నేకీ చీజ్ నహీ హై!

'కాటేతో ఖూన్ ఆతాహై' లాంటి ఒక్క వాక్యం డైలాగ్‌తో, తన ప్రత్యేకమైన ఠీవీ నడకతో 'రాజ్‌కుమార్' ప్రేక్షకులనందరినీ తన కోటు జేబులో కూరి, మరీ వెళ్ళి పోయాడు. మిగిలిన పిడికెడు ప్రేక్షకులను మరో దమ్‌దార్ పంచ్ డైలాగ్' -'చునాయ్ సేర్! జిస్‌కే ఘర్ కాంచ్‌కే హోతే హైం...' అంటూ ఫెళ్ళుమని 'డ్రింకు గ్లాసు'ను ఒక్క దెబ్బతో ముక్కలు చేసి, అదే ఠీవీ నిండిన నడకతో, మరో జేబులో కూరి స్వంతం చేసుకున్నాడు. అదీ స్టైల్‌తో స్కార్ఫ్‌ను మెడ చుట్టూ విసురుగా వేస్తూ.

ఆ విసురు దెబ్బకు చిన్నా చితకా ప్రేక్షకులు కూడా లేచి పరుగు పరుగున 'అన్నా... అన్నా... ఏం యాక్షన్ చేసినవ్.... అబ్బబ్బా...! అంటూ కోటు జేబులో బలవంతంగా దూరిపోయి కూర్చున్నారు.

-'జానీ!!' డైలాగ్ రాజ్‌కుమార్ 'ట్రంప్‌కార్డు'! ఆ తర్వాత అవసరం ఉన్నా లేకున్నా ఆయనకు 'జానీcc! డైలాగ్ అందించబడింది. రసిక మిత్రులారా!

ఇక్కడ ఓ విషయం జ్ఞాపకం ఉంచుకోండి!

హిందీ సినిమాల్లో అసలు సిసలు డ్యాన్సింగ్- పుష్షింగ్ -స్టైలిష్ -రఫ్ అండ్ టఫ్ జంపింగ్ స్టార్ షమ్మీకపూర్! ఆయన్ను కాపీ కొట్టేవారు. బస్తాల కొద్దీ వచ్చారు. చిరుగుల్లోంచి జారి పడ్డట్టు మాయమై పోయారు.

అడపా దడపా ఒకరో ఇద్దరో కాసేపు నిలదొక్కుకున్నా మరో 'డ్యాషింగ్' షమ్మీ కపూర్ రానేలేదు.

అలాగే! కేవలం ఒకే ఒక పంచ్ డైలాగ్ 'జానీ'తో సినిమా మొత్తాన్ని అవలీలగా తన చుట్టూ స్టైల్‌గా తిప్పుకున్న 'రాజ్‌కుమార్' అంతటివాడు హిందీ సినీ రంగంలో మరొకరు లేరు. రాలేదు. రాకపోవచ్చు కూడా!

కేవలం 'రాజ్ కుమార్' డైలాగ్‌ల కోసం సినిమాలు చూసినవారు లక్షల్లో ఉన్నారు. ఆయన డైలాగ్‌లతో బతికి 'హమ్మయ్య' అనుకొని తెరించిన చిత్రాలు ఉన్నాయంటే అతిశయోక్తి కాకూడదు!

హమ్‌రాజ్(67), నీల్‌కమల్, మేరే హుజూర్ (68), హీర్-రాంఝా (70), పాకీజా(71), లాల్ పత్థర్ (71), బులందీ (80), షరారా, రాజ్ తిలక్ (84)... మధ్యలో కొన్ని చిత్రాలు పోనూ 1992లో తిరంగా, కుద్రత్ (81), ఏక్ నయీ పహేలీ(84), మర్తే దమ్‌తక్ (87)లో వయస్సు పైబడ్డా 'రాజ్‌కుమార్' జీవించాడు.

దీనిపై మీ స్పందనను రచయితకు తెలియచేయవచ్చు.
ఫోన్ : 08732223622

దిలీప్‌కుమార్‌తో సమఉజ్జీగా తూగిన సౌదాగర్ (91) లక్షలాది రసికుల పాలిట వరప్రసాదం అని భావిస్తారు సినీ ప్రియులు. పైగామ్ (59) తర్వాత ఆ ఇద్దరు హేమాహేమీలు దాదాపు 3 దశాబ్దాల తర్వాత కలిసి నటించారు. రాజకుమార్ ఆఖరు చిత్రం గాడ్ అండ్ గన్ (1995) 69 సంవత్సరాల వయస్సులో 'జానీcc" గొంతు క్యాన్సర్‌తో మూగపోయింది. జులై 3-1996లో రాజ్‌కుమార్ తిరిగి రాని లోకాలకు పయనమై పోయాడు.

తన చిత్ర విచిత్రమైన వేషధారణతో పాటు రసికుల పాలిట ఎన్నో రహస్యాలు మిగిల్చిన రాజ్‌కుమార్- తన అంతిమ యాత్రలో ఎలాంటి 'హోరూ-షోరూ' ఉండకూడదని వాంఛించాడు.

ఆయన శ్రీమతి పేరు 'గాయిత్రి' అని మాత్రమే తెలుసు. ఇతర సినీ నటులకుమల్లే వింతలూ, విశేషాలు, వివరాలు తెలియవు.

కొడుకు పురు రాజ్‌కుమార్, కూతురు వాస్తవిక అని తెలుసు.

ప్రస్తుతం ఏం చేస్తున్నారో తెలియదు.

అంతెందుకూ? రాజ్‌కుమార్ ది 'విగ్గు' అని అప్పట్లో మహా గోల! తల మీద చెయ్యి పెట్టి తడిమే ధైర్యమెవరికుందనీ?

చేతిలో కత్తులూ, కటార్లూ, తుపాకులూ, బాంబులూ లేకున్నా నోటితో 'జానీcc' అంటే చాలు!

పిడికెడు మసి బొగ్గై చచ్చి వూరుకోమూ!

అదేమిటి? అలా చూస్తారూ?

ఇన్ని సినిమాల్లో ఆయన 'జానీcc" అంటే ఒక్కడంటే ఒక్కడైనా తిరగబడి....'ఆc! ఏందీ? జానీcc జానీcc అంటన్నవ్? ఆపురా నీలొల్లి! డిప్ప మీద ఉన్నది విగ్గా? అస్సల్ వెంట్రుకలా? ఆc? చెప్పే ముందు!" అని అడిగిన మొనగాడిని చూయించండి!

❄



వీరి వీరి గుమ్మడి పండు

జవాబు

వీరి వీరి
గుమ్మడి
పండు
వీరి పేరు
కరిష్మా కపూర్





ఎస్. వెంకట్రావు

సముద్రగర్భంలో జీవకాంతి

కొన్ని జీవులు తమ జీవకాంతిని వినియోగించుకొని ఆహార జీవులను సంపాదించుకుంటే, మరికొన్ని జీవులు తమ శత్రువులను బెదిరించి తాము తప్పుకుని పారిపోవడానికి దాన్ని ఉపయోగించుకుంటాయి. సముద్రగర్భంలో నివసించే ఒకరకమైన రొయ్యలు ఈ పద్ధతిని బాగా ఉపయోగించుకుంటాయి. శత్రువు ఎదురైనప్పుడు ఇవి తమ శరీరం నుండి కాంతికారకమైన రసాయనిక పదార్థాన్ని విడుదల చేస్తాయి. అది నీటిలోని ఆక్సిజన్‌తో కలిసి ఒక వింతకాంతి మేఘం వలె మారిపోతుంది. ఇదంతా క్షణాలలో జరిగిపోవటం వలన ఈ హఠాత్పరిణామానికి శత్రువు బెంబేలు పడిపోతుంది. అదే అదనుగా చేసుకొని రొయ్య పారిపోతుంది.

సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాల నుండి మనకు ప్రధానంగా కాంతి లభ్యమవుతుంది. ఇందులో చంద్రునికి స్వయం ప్రకాశకశక్తి లేదు. సూర్యకాంతి చంద్రుని పైబడి పరావర్తనం ద్వారా భూమిని చేరుతుంది.

భూమిపైన, సముద్రగర్భంలో నివసించే అనేక జీవుల శరీరం నుండి కూడా కాంతి ప్రసారమవుతుంది. పచ్చిక బయళ్ళలోనూ, పొదలలోనూ సంచరించే మిణుగురు పురుగుల శరీర క్రిందిభాగం నుండి ఒకరకమైన తెల్లనికాంతి ప్రసారమవుతుంది. ఇట్లాంటి కాంతిని ప్రసారంచేసే జీవులు సముద్రగర్భంలో అసంఖ్యాకంగా ఉంటాయి.

ఈ విధంగా జీవుల నుండి ఉద్భవించే కాంతిని జీవశాస్త్ర పరిభాషలో "బయో ల్యుమినిసెన్స్" అని, సాధారణంగా "ఫాస్ఫొరిసెన్స్" అని అంటారు. తెలుగులో దీన్ని "జీవోద్దీప్తత" లేదా "జీవకాంతి" అంటారు. సూర్యకిరణాలు ప్రసారం కాని సముద్రగర్భంలో పగలు కూడా దట్టమైన చీకటి ఉంటుందని గతంలో శాస్త్రవేత్తలు భావించే వారు. కాని ఆ తర్వాత పరిశోధనలలో అనేక జీవరాసులు కాంతిని విరజిమ్ముతాయని, వాటివలన అక్కడ వెలుగు వ్యాపించి వుంటుందని కనుగొన్నారు.

సముద్రపు సగటులోతు 4 వేల మీటర్లు. కొన్నిచోట్ల అది 11వేల మీటర్ల లోతు వుంటుంది. సముద్రతలంపై పడిన సూర్యకిరణాలు అంత లోతుకు ప్రసారం కాలేవు. సూర్యుని కిరణాలలో వుండే సప్త వర్ణాలలో ఎరుపు, పసుపుపచ్చ, వయొలెట్, ఆకుపచ్చ రంగులు కేవలం 100 మీటర్ల లోతుకు పోయేసరికి దాదాపు అదృశ్యమవుతాయి. నీలిరంగు మాత్రం చాలా దూరం చొచ్చుకుపోయి తిరిగి వెనక్కు పరావర్తనం చెందగలుగుతుంది. అందువల్లనే మనకు సముద్రం నీలిరంగులో కనిపిస్తుంది. అయితే నీలిరంగు కూడా ఇంకా కొన్ని మీటర్ల దూరంలో అదృశ్యమవుతుంది. అక్కడి నుండి మిగిలిన సముద్ర గర్భమంతా చీకటిమయంగా ఉంటుంది.

కాని ఈ ప్రదేశంలో అనేక రకాల జంతువులు నివసిస్తుంటాయి. వాటికి కావలసిన కాంతిని అవి తమ శరీరాల నుండే జీవకాంతి రూపంలో ప్రసారం చేస్తుంటాయి. ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగానే వాటి శరీర నిర్మాణ వ్యవస్థ కూడా మారిపోతుంది.

జీవకాంతిని విడుదల చేసే జీవుల శరీరంలోని కొన్ని భాగాల నుండి ఒకరకమైన రసాయనిక పదార్థం విడుదలవుతుంది. అది ఆక్సిజన్‌తో కలిసి రసాయనిక చర్య జరిపినప్పుడు దాని నుండి విడుదలయ్యే శక్తి కాంతిరూపంలో ఉంటుంది. అదే జీవకాంతి (బయో ల్యుమినిసెన్స్). ప్రకృతిలోని అనేక రకాల జీవులు జంతువృక్షాలు, ఏకకణ జీవులు, బహుకణ శరీర నిర్మాణ వ్యవస్థ కలిగిన జీవులు ఈ జీవకాంతిని ప్రసారం చేస్తాయి. సముద్రంలో గల అనేక రకాల చేపలు, రొయ్యలు, నాచు మొక్కల నుండి ఈ రకమైన కాంతి వెలువడుతుంది.

జీవకాంతి వలన జీవులు అనేక ప్రయోజనాలను నెరవేర్చుకుంటాయి. అందులో ముఖ్యమైనది వెలుగు. సముద్రగర్భంలో వెలుగు లేకపోవటం వలన అక్కడి ప్రదేశాలను గుర్తించడానికి గాని, ఇతర జీవులను గుర్తించడానికిగానీ జీవకాంతి అవసరం. కొద్దిగా మిణుగురు పురుగులను పట్టుకొని ఒక గాజు సీసాలో వేసి చీకటి గదిలో పెడితే దాని నుండి వచ్చిన వెలుగు గది అంతటికీ ప్రసారమవుతుంది. ఆ వెలుతురులో మనం వార్తా పత్రికలను కూడా చదవగలుగుతాము. చీకటి రాత్రులలో సముద్రంలోని జీవకాంతి ఒక్కోసారి దేదీప్య మానంగా ఉంటుంది. అలలు వచ్చినప్పుడు చూస్తే సముద్రంలోని నీరు మండిపోతున్నట్లు కనిపిస్తుంది. నీటిలో ఈదుతున్న చేపలు, ఇతర జీవుల శరీరాలపై లక్షలాది చిన్న చిన్న కాంతికణాలు కనిపిస్తాయి. సముద్రతలంపై ఉండే 'ప్లాంక్టన్లు' అనే చిన్నచిన్న జీవులు కూడా జీవకాంతిని ప్రసారం చేస్తాయి. జీవులలో జీవకాంతిగల అంగాలను "కాంతి అంగాలు" (ఫొటో ఫోర్స్) అంటారు.

ఆడ మగ జీవులు ఒకదానినొకటి గుర్తుపట్టడంలో ఈ జీవకాంతి బాగా ఉపయోగపడుతుంది. మిణుగురు పురుగులలో ఈవిధమైన ప్రక్రియ మనం చక్కగా గమనించవచ్చు. అమెరికన్ "లాంపిరిడే" అనే ఒకరకమైన మిణుగురు పురుగులు ప్రసారం చేసే కాంతి మెరుపుల వెనుక రహస్య సంకేతాలు దాగి

వున్నాయని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. చీకటి పడ్డ తరువాత ఆడ పురుగు ఒక గడ్డి పరకెక్కి కాంతి మెరుపుల ద్వారా సంకేతాలను పంపిస్తుంది. పరిసరాలలో సంచరిస్తున్న కీటకాలలో దాని జాతికి చెందిన మగపురుగులకు మాత్రమే ఆ సంకేతాలు అర్థమవుతాయి. ఈ సంకేతాలు దృష్టిలో పడ్డ మగ పురుగులు ఆడపురుగుల వద్దకు చేరి సంపర్కం జరుపుతాయి. ఆడ, మగా పురుగుల గుర్తింపుకే కాకుండా సముద్రాలలో సంఘాలుగా నివసించే గుణం వున్న జీవులు, ఒక చోట చేరడానికి కూడా ఈ మెరుపుల సంకేతాలు తోడ్పడతాయి.

మనకు సినిమాలలో పెద్ద పెద్ద పాములలాంటి చేతులు గలిగిన జల చరాలు పడవలను నిలిపివేస్తున్నట్లు చూపిస్తుంటారు. వీటిని 'స్క్విడ్'లు అంటారు. వీటిలో చాలా చిన్నవి కూడా ఉంటాయి. ఇవి తమ పొడవాటి చేతులపైనున్న కాంతి అంగాల నుండి ఒక రకమైన సంకేతాలు పంపుతాయి. ఈ సంకేతాలను గుర్తించిన ఇతర స్క్విడ్‌లు ఒకచోట చేరి గుంపులుగా ఏర్పడతాయి. ఇంకా ఇతర అనేక జీవులు సముద్రగర్భంలో తమ జాతిజీవులు ఎక్కుడున్నాయో తెలుసుకోవడానికి ఈ మెరుపు సంకేతాలను ఉపయోగించుకుంటాయి.

ఆహారాన్ని సంపాదించుకోవడానికి కూడా కొన్ని రకాలైన జీవులు జీవకాంతిని ఉపయోగించుకుంటాయి. సముద్రంలోని అనేక చిన్నచిన్న చేపలు, వెన్నెముక లేని చిన్నచిన్న జీవులు కాంతివైపు ఆకర్షించబడతాయి. పెద్దచేపల శరీరంపైగల కాంతి అంగాల నుండి వచ్చే జీవకాంతికి ఆకర్షింపబడి చిన్న చిన్న చేపలు అక్కడకు చేరుతాయి. వాటిని పెద్దచేపలు మింగేస్తాయి. కొన్ని రకాల చేపలు మరికొంచెం తెలివితేటలు ప్రదర్శిస్తాయి. వాటిలో కాంతి అంగాలు దౌడలపైన, కొన్నింటికి నోటిలో కూడా ఉంటాయి. ఆ కాంతి అంగాలవైపు ఆకర్షించబడిన చేపలను, చిన్న జీవులను ఇవి కష్టం లేకుండా మింగేస్తాయి.

ఈ విధంగా కొన్ని జీవులు తమ జీవకాంతిని వినియోగించుకొని ఆహార జీవులను సంపాదించుకుంటే, మరికొన్ని జీవులు తమ శత్రువులను బెదిరించి తాము తప్పుకుని పారిపోవడానికి దాన్ని ఉపయోగించుకుంటాయి. సముద్రగర్భంలో నివసించే ఒకరకమైన రొయ్యలు ఈ పద్ధతిని బాగా ఉపయోగించుకుంటాయి. శత్రువు ఎదురైనప్పుడు ఇవి తమ శరీరం నుండి కాంతికారకమైన రసాయనిక పదార్థాన్ని విడుదల చేస్తాయి. అది నీటిలోని ఆక్సిజన్‌తో కలిపి ఒక వింతకాంతి మేఘం వలె మారిపోతుంది. ఇదంతా క్షణాలలో జరిగిపోవటం వలన ఈ హఠాత్పరిణామానికి శత్రువు బెంబేలు పడిపోతుంది. అదే అదనుగా చేసుకొని రొయ్య పారిపోతుంది.

సముద్రంలో నివసించే సెపియా అనే జంతువుపై స్క్విడ్, కటిల్‌ఫిష్ అనే జంతువులు దాడిచేస్తే అవి తమ శరీరం నుండి నల్లనిరంగు పదార్థం విడుదల చేస్తాయి. ఇది నీటిలో కలిసి నల్లని మేఘంవలె ఏర్పడుతుంది. దీనిమాటున ఈ జంతువులు శత్రువుల నుండి తప్పించుకొని పారిపోతాయి.

అయితే జీవకాంతి అంగాలు వుండటం వలన కొన్ని జంతువులకు నష్టం కూడా వాటిల్లుతుంది. వీటి వలన అవి ఎక్కడ ఉన్నాయో శత్రువులకు తెలిసిపోవడం చేత వాటి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది. అయినప్పటికీ సూర్యకాంతిలేని ఆవాసాలలో ముఖ్యంగా సముద్రగర్భంలో జీవుల మనుగడకు ఈ జీవకాంతి చాలా అవసరం.

సాగరజలాలలో లోతుకు పోతున్న కొద్దీ వివిధ లోతులలోని జంతువుల నేత్రాల నిర్మాణానికి అక్కడ లభ్యమయ్యే సూర్యకాంతి లేదా జీవకాంతికి పరస్పరం సంబంధం వున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. సముద్ర ఉపరితలంలో వుండే జంతువులకు స్పష్టమైన నేత్ర నిర్మాణం ఉంటుంది. కొంత లోతుకు పోయిన తర్వాత, సూర్యకాంతి లోపించిన ప్రదేశాలలో జంతువుల కళ్లు క్షీణించి పోయి వుంటాయి. కొన్ని జంతువులకు అసలు నేత్రాలే వుండవు. ఆ ప్రదేశంలో సూర్యకిరణాల ప్రసారంగానీ, జీవకాంతిగాని లేకపోవటం వలన అక్కడి జంతువులకు కళ్లతో అవసరం ఉండదు. అందువలన వాటి కళ్లు బాగా క్షీణించిపోతాయి. లేదా పూర్తిగా అదృశ్యమైపోతాయి. సముద్రంలో ఇంకా లోతుకుపోతే అక్కడ జీవుల నుండి అఖండమైన జీవకాంతి ప్రసారమవుతుంది. అందువలన అక్కడి జీవులకు కళ్లు బాగా అభివృద్ధి చెందివుంటాయి. కాంతి ప్రసారం తక్కువగా వుండే ప్రదేశాలలోని జంతువుల కళ్లు కాండాలవంటి నిర్మాణాలపై ఏర్పాటు చేయబడి వుంటాయి. వీటిని "టెలిస్కోపిక్ నేత్రాలు" అంటారు. కొన్ని రకాల సముద్ర రొయ్యల నేత్రాలు ఈ విధమైన నిర్మాణం కలిగివుండటం మనం గమనించవచ్చు.

గుహలలో అంధకారంగా ఉన్నప్పటికీ అక్కడి జలచరాలు జీవకాంతిని ఉత్పత్తి చేయలేకపోవటం విశేషం. భూమిపైగల జలచరాలలో ఒక న్యూజిలాండ్ గ్లోవర్మ్ (ఆరాక్నోకాంపా ల్యుమినోసా) అనే జీవి మాత్రమే జీవకాంతిని ఉత్పత్తి చేస్తుంది. ❊





జి. ఎల్. నరసింహారావు

హైకోర్టు న్యాయవాది, 9848994240

వాటా రావాలంటే ఏం చేయాలి?

మా నాన్నగారికి స్వంతంగా భూమి ఉంది. దానిలో ఇల్లు వుంది. మేం ముగ్గురం అన్నదమ్ములం, ఒక చెల్లి. నేను పెద్దవాడిని. అందరూ మేజర్లే. అయితే మా నాన్నగారు చనిపోయారు. నేను వివాహం చేసుకున్నాను. వేరే కాపురం వుంటున్నాను. అయితే ఆ ఇళ్ళు, భూమి ఎవరి పేరు మీద రిజిస్టర్ చేయించలేదు. కాని మా అమ్మా, మిగతా వాళ్ళు ఆ ఆస్తి మొత్తాన్ని రెండవ కుమారుడికి రాసివ్వాలనుకుంటున్నారు. పెద్ద కొడుకు అనుమతి లేకుండా తల్లికి రాసే హక్కు వుందా? ఒకవేళ ముందుగా ఆ ఆస్తి మొత్తాన్ని తల్లి పేరు మీద రాయించుకుంటే... ఆ తరువాత రెండవ కుమారునకు రాసే హక్కు వుంటుందా? నా వాటా నాకు రావాలంటే ఏం చేయాలి? ఆ ఆస్తిని మా అమ్మ పేరు మీద రాయనివ్వకుండా చేసే హక్కు నాకు వుంటుందా ?

నారాయణ, సీతంపేట.

మీ తండ్రిగారి భూమికి సంబంధించి ఆయన ఎవరికి వీలు గాని, ఇతరత్రా బహుమతి పత్రాలుగాని రాసి ఉండకపోతే మీ అమ్మగారితో సహా కుమారులు, కూతుళ్లు ఎంత మంది ఉంటే అంత మందకి సమాన వాటా పొందగల్గుతారు.

మీ ఆస్తిలో మీ అమ్మకు ఒక భాగం, పిల్లలుగా మీ నల్గురికి నాల్గు భాగాలుగా విభజించబడుతుంది. మొత్తం ఐదు భాగాలు. అందరికి సమాన హక్కులుంటాయి. మీ అమ్మగారి ఆస్తిని తనకిష్టం వచ్చిన వారి పేర్ల మీద రాసుకునే హక్కు తనకు ఉంటుంది.

మీకు మాత్రం 1/5 భాగం ఉంటుంది. భాగ పంపిణీ పత్రం రాసుకుని ఎంఆర్‌ఓ ఆఫీసులో మ్యుటేషన్ పెట్టించుకోవచ్చు.

మీ తల్లి పేరు మీద మాత్రమే పట్టా మార్పు చేయలేము. రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అందరి బయానాలు తీసుకొని గ్రామంలో విచారించి అందరి పేర్లు రాయవలసి ఉంటుంది. మీ అమ్మగారి పేరు మీద మొత్తం ఆస్తి బదలాయింపు జరగదు. మీరు రెవెన్యూ అధికార్లను కలసి దరఖాస్తు చేసుకోండి.

కథా నిలయం

సమూహంతో సార్థకత

సి.నారాయణరెడ్డి తెలుగు సాహిత్యంలోనూ సాంస్కృతికావరణంలోనూ చెరగని సంతకం వంటి వ్యక్తి. ఆయన సభారంజనం అందరికీ అనుదినం కనిపిస్తుంది. కాని ఆయన అహరహ అక్షరయానం సాహిత్య ప్రియులకు తప్పక తెలుస్తూనే వుంటుంది. 'ఊపిరాడ్డం లేదు, ఉక్క పోస్తుంది నాకు ఏసీ గదిలో, కారణం తెలిసిపోయింది, కవిత్వం రాయలేదు' అని చెప్పుకున్న నిరంతర కవితా యాత్రికుడు సినారె. అనేకానేక కావ్యాలు, కవితా సంపుటాలు, చలనచిత్ర గీతాలు సృష్టించిన ఆయన బహుభాషా కోవిదుడు, తెలుగులో తొలి తరం ఆధునిక సాహిత్య పరిశోధకుడు కూడా. అత్యున్నతమైన జ్ఞానపీఠంతో సహా ఎన్నో అవార్డులు అందుకోవడం, అధికార అనధికార బాధ్యతలు నిర్వహించడం ఆయన కార్యదక్షతను తెలియజేస్తాయి. ఇన్ని ప్రత్యేకతలు కలిగిన సినారె గత కొన్నేళ్లుగా తన ప్రతి పుట్టిన రోజుకు ఒక కవితా సంకలనం విడుదల చేయడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. ఆ కోవలోనే 2008లో 'సమూహం వైపు' అన్న తాజా సంకలనం ప్రకటించారు.

ఇందులోని కవితలన్నీ సినారె గమనశీలతనూ, చైతన్య దృష్టిని తెలియపరిచేవిగా వుండటం ఆశ్చర్యం కలిగించదు. 'అలలే అనుచరులై' అన్నది తొలి కవిత. 'నా వెనక అలలున్నాయి/ పొంగులెత్తే అలలు/ క్షణమైనా వూపిరి ఆపని అలలు/ అవి నన్ను నడిపిస్తుంటాయి' అని ప్రకటిస్తూ సినారె సంపుటాన్ని ప్రారంభించారు. 'మూలాలు చిన్నవైనా' కవితలో చినుకు జల్లుగా కురియడం, చిగురు నూరు రేకుల పువ్వుగా విచ్చుకోవడం, వ్యక్తి చైతన్యం వేయి పిడికిళ్లెత్తి విజృంభించడం వంటి అంశాలను ప్రస్తావించి 'అద్భుత పరిణామాల మూలాలు చిన్నవే' అని సముచిత సమయంలోవ్యాప్తిపొందడమే కీలకమని ప్రబోధిస్తాడు. 'ఆవులించే గుహలు గర్జిస్తేనేగాని/ అడవి ఉలికి పడి లేవదు' అంటూ చైతన్యవంతమైన ప్రతిఘటనకు పిలుపునిస్తాడు. పుస్తకానికి శీర్షిక అయిన 'సమూహం వైపు' కవితలో మానవ సంబంధాలు మమతానురాగాలై పైకి లేస్తుంటే ఒంటికి చుట్టుకున్న ఏకాంతం పొరలు పొరలుగా విడిపోతుందనీ, వంటిరి శరీరం జన తరంగిణిలో కలిసి పోతుందని కవితాభాషలో చెబుతాడు. ఏకాంతంలో ఉదయించే అక్షరాలు సమూహం నాల్కల మీద నర్తించినప్పుడే సార్థకమవుతాయని సాహిత్య పరమార్థాన్ని చాటి చెబుతాడు. 'కొలిచి చూస్తే దీని లోతులు కొలిక్కి రావు/ మునిగి చూస్తే తప్ప' అంటూ లోకాన్ని తెలుసుకోవడానికి ఆచరణాత్మక అధ్యయనమే గీటు రాయని చెబుతాడు. తను వయసుతో, ప్రకృతితో, సమాజంతో ఇలా పరిపరివిధాల జరిపిన సంభాషణలను అక్షరాలుగా అందిస్తాడు. ఆఖరుగా శబ్దాన్ని వినడంలో విశేషమేముంది, నిశ్శబ్దాన్ని వినగలగాలని కర్తవ్యం చెబుతాడు. మొత్తంపైన ఈ సంపుటంలోని దాదాపు అరవై కవితలలోనూ కవి సామాజిక విషయాలను ప్రత్యక్షంగా ప్రస్తావించడం కంటే పరోక్షంగా ప్రకృతికి ఆపాదించి చెప్పడమే ఎక్కువగా చూస్తాం. విశ్వంభర కవిగా ప్రసిద్ధుడైన సినారె కవిత్వంలో ఎక్కువగా పంచభూతాలు ప్రత్యక్షమవుతుంటాయి. వాటితో కాల్పనిక భాషణమే ఆయన కవిత్వం. సామాజికులలో వ్యక్తమయ్యే ధోరణులను కూడా సాధారణీకరణలుగా అక్షరబద్ధం చేస్తుంటాడు. అమూర్త భావనలుగా భాషణలుగా కనిపించే ఈ కవితల మాటున సినారె జీవన దృక్పథం తొంగిచూస్తుంటుంది. సమూహం వైపు కూడా ఆ దిశగా రూపొందిందే.

సమూహం వైపు
(కవితా సంపుటి)
డా.సి.నారాయణరెడ్డి
వెల: 100/-,
పేజీలు:136
ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, నవోదయ బుక్ హౌస్, హైదరాబాద్.

- ప్రమర

విశ్వసుందరి

పద్య కావ్యము
రచన:
మేడిచర్ల ప్రభాకర్ రావు,ఎం.ఎ.,
వెల:30/-
పేజీలు:70
ప్రతులకు:
గీతా భవనం,
స్టేషన్ రోడ్
నిజామాబాద్.

పూతరేకులు

మహాశివభట్టు లక్ష్మణరాజు
కవి. బొ.పా.ర
వెల:50/-,
పేజీలు: 68
ప్రతులకు:
విశాలాంధ్ర
పబ్లిషింగ్ హౌస్,
హైదరాబాద్.
అన్ని బ్రాంచీలు.

డా॥ వాసిరెడ్డి సీతాదేవి సాహిత్యం -10



నవలలు
వాసిరెడ్డి నారాయణ రావు
వెల: 180/-,
పేజీలు: 464
ప్రతులకు:
విశాలాంధ్ర
పబ్లిషింగ్ హౌస్
4-1-435,
బ్యాంక్ స్ట్రీట్,
హైదరాబాద్.

మంచు లోయ

ఒమ్మి కథలు
ఒమ్మి రమేష్ బాబు
వెల: 95/-,
పేజీలు: 175
ప్రతులకు:
వై. నిర్మల,
హెచ్.ఐ.జి.-II, బి-12,
ఎఫ్, -1,
బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్.



కాపీ... పేస్ట్

వీళ్లని చూస్తుంటే ఏమని పిస్తోంది? కంట్రోల్ 'సి' కంట్రోల్ 'వి' లా అదేనండీ... కాపీ, పేస్ట్‌లా వున్నారనిపిస్తోందా! పది కవలల జంటలు చూసేసరికే ఇలా అంటున్నారే. ఇంకా ఇలాంటి వందల జంటల్ని చూస్తే ఇంకేమంటారో. అసలు విషయానికొస్తే ఇటీవల ట్విన్స్‌బర్గ్‌లో జరిగిన కవలల పోటీలకు విచ్చేసిన వారే ఇలా ఫోజులిచ్చారు మరి. వీరికి రకరకాల పోటీలు పెట్టి విజేతలకు బహుమతులిచ్చారు లెండి. అదన్న మాట కాపీ పేస్ట్ సంగతి!



ENTERED

కిచిడీ

సాహిల్. కె

మొఘల్ చక్రవర్తి అక్బర్ తెలుసుకదా. సాహిత్యం, సంగీతం, చిత్రకళ వంటి వివిధ రంగాలలో ప్రావీణ్యం సాధించిన తొమ్మిది మంది ఆయన ఆస్థానంలో వుండేవారు. వారినే నవరత్నాలు అని పిలిచేవారు. వారిలో బీర్బల్ ఒకడు. తన చతురత, తెలివితేటలతో సామాన్య ప్రజలలో కూడా మంచి గుర్తింపు పొందాడు. అక్బర్-బీర్బల్ మధ్య జరిగిన ఎన్నో సంభాషణలు కథల రూపేణా బహుళ ప్రచారం పొందాయి. వాటిలో కొన్ని వీలైనప్పడల్లా చెప్పకుందాం.

ఓరోజు సాయంత్రం అక్బర్, బీర్బల్ కలిసి చెరువు గట్టున వ్యాహ్యాళికి వెళతారు. అక్కడ చెరువులో నీళ్ల స్వచ్ఛంగా కనిపించడంతో అక్బర్ కాసేపు చెరువు గట్టున కూర్చుందామంటాడు. చెరువులో చెయ్యి పెట్టగానే నరాలన్నీ జివ్వుమంటాయి. చలికాలం కావడంతో నీళ్లు చల్లగా ఐసుముక్కల్లా వుంటాయి. అంత చల్లటి నీళ్లల్లో ఎవ్వరూ కాసేపు కూడా వుండలేరనిపిస్తుంది అక్బర్‌కు.

"బీర్బల్! ఈ నీళ్లు ఇంత చల్లగా వున్నాయికదా. ఎవరైనా వీటిలో మెడ వరకు మునిగి రాత్రంతా వుండగలరా?! ఒకవేళ వుంటేగనక వంద బంగారు నాణేలు ఇస్తాను". అంటాడు బీర్బల్‌తో.

దానికి అతను కాసేపు ఆలోచించి "లేకేం ప్రభూ! మీరు నాణేలు ఇవ్వాలేగానీ ఎవరైనా ఆ సాహసం చేస్తారు. కావాలంటే టమకు వేయించండి..." అంటాడు నమ్మకంగా బీర్బల్.

వంద బంగారు నాణేలనేసరికి ఆశపడ్డా ... తెల్లవార్లూ అంత చల్లటి నీళ్లల్లో వుండాలనేసరికి వెనక్కు తగ్గుతారు చాలామంది. ఒక్కడు మాత్రం ధైర్యంగా నిలబడతాడు. అంతేకాదు! ఆ రాత్రంతా నీళ్లల్లోనే మెడ వరకు మునిగి వుంటాడు. అందుకు బీర్బలే కాపలా వుంటాడు. అక్బర్ ఇదంతా తెలుసుకొని ఆశ్చర్యంగా...

"ఓయీ! అంత చల్లటి నీళ్లల్లో అంతసేపు ఎలా వున్నావు? చలి వేయలేదా?" అనడిగాడు.

"లేదు మహా ప్రభూ! చెరువు పక్కనే వున్న వీథిలైటు మీద నా దృష్టంతా పెట్టి ...అలా చూస్తుండిపోయాను. నాకు ఇంక చలి తెలియలేదు" అని చెప్తాడు.

"ఓహో...అదన్నమాట సంగతి. అక్కడెక్కడో వున్న లైటు వెలుతురు చూస్తూ చలికాగావన్నమాట. అయితే నేను నీకు వంద నాణేలు ఇవ్వను పో" అంటాడు.

దానికా వ్యక్తి చాలా బాధపడతాడు. చక్రవర్తే అలా అంటే ఇంక ఎవరికి చెప్పకోవాలబ్బా...అనుకుని బావురుమంటాడు. సన్నిహితుల సలహా మేరకు బీర్బల్‌ను కలిసి తన గోడు వెళ్లబోసుకుంటాడు.

❖ ❖ ❖

తర్వాత ఓరోజు సభకు అంతా వస్తారు ఒక్క బీర్బల్ మినహా. భటుడితో కబురు పంపుతాడు అక్బర్ చక్రవర్తి. "కిచిడీ వండుతున్నాను. కాగానే వచ్చేస్తానని చెప్ప" అంటూ అతగాణ్ణి పంపిస్తాడు బీర్బల్. కానీ ఎంతకీ సభకు వెళ్లడు. బీర్బల్ ఆలస్యానికి కారణం ఏంటో తెలుసుకుందామని చెప్పి అక్బర్ స్వయంగా వెళ్తాడు ఇంటికి. అక్కడ ఆయనకు కనిపించిన దృశ్యం చూచి నవ్వు, కోపం రెండూ వస్తాయి.

మనసులో నవ్వుకున్నా... పైకి చిరుకోపం ప్రదర్శిస్తూ..."కట్టెలకు అంత దూరంలో కిచిడీ గిన్నె వేళ్లాడదీసి వండితే ఎలా వుడుకుతుంది? ఎప్పటికి వుడుకుతుంది బీర్బల్. ఒక్కోసారి ఇంత తెలివి తక్కువగా ప్రవర్తిస్తావేంటి నువ్వు?ఇది ఉడికి...నువ్వు ఆస్థానానికి వచ్చేసరికి తెల్లవారుతుందికదా" అంటాడు.

"అవును కదా మహారాజా! కట్టెల సెగ తగలకుండానే తగులుతుందని ఊహించుకుంటే వంట పూర్తికాదు. అలాగే చెరువులో మునిగిన వ్యక్తికి అల్లంత దూరాన వున్న వీథ లైటు వేడి అందిందనడం కూడా అంతే కదా జహాపనా?" అంటాడు.

అప్పడు అక్బర్‌కు తన తెలివితక్కువతనం బోధపడి...

"అవును బీర్బల్! నువ్వు చెప్పింది నిజమే. అతనికి వంద బంగారు నాణేలు ఇవ్వవలసిందే..." అనుకుంటూ వెంటనే సభకు వెళ్లిపోతాడు.